


## ఆర్‌సీబీ టాప్ షో.. కృనాల్ ఆల్‌రౌండ్ మెరుపులు

ఐపీఎల్-18లో ప్రత్యర్థులను వారి సొంతవేదికల్లో చిత్తు చేస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ).. మరో థ్రిల్లింగ్ విక్టరీతో అదరగొట్టింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించిన బెంగళూరు.. ఏడు విజయాలతో పాయింట్ల పట్టికలో 14 పాయింట్లతో అగ్రస్థానాన నిలవడమే గాక ప్లేఆఫ్స్ రేసులో మిగిలిన జట్ల కంటే ముందే బెర్తును ఖరారు చేసుకుంది. క్యాపిటల్స్ నిర్దేశించిన 163 పరుగులు ఛేదనను ఆ జట్టు.. 18.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి పూర్తిచేసింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కృనాల్ పాండ్యా ఆల్‌రౌండ్ (47 బంతుల్లో 73*, 5 ఫోర్లు, 4 సిక్స్‌లు; 1/28) మెరుపులకు తోడు విరాట్ కోహ్లీ (47 బంతుల్లో 51, 4 ఫోర్లు) మరో అర్ధశతకంతో మెరిశాడు. మొదట బెంగళూరు బౌలర్లు భువనేశ్వర్ (3/33), హాజిల్‌వుడ్ (2/36) కట్టడి చేయడంతో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ.. నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయి 162 పరుగుల స్కోరుచేసింది. కేఎల్ రాహుల్ (39 బంతుల్లో 41, 3 ఫోర్లు) నెమ్మదిగా ఆడగా ఆఖర్లో ట్రిస్టన్ స్టబ్స్ (18 బంతుల్లో 34, 5 ఫోర్లు, 1 సిక్స్) బ్యాట్ ఝుళిపించాడు.


# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
సోమవారం
28.04.2025

సంపుటి : 15 సంచిక: 229
పేజీలు: 8 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్


## చంచల్ గూడ జైలుకు కాళేశ్వరం ఈఎన్సీ

- భూక్యా హరిరామ్ 14 రోజుల రిమాండ్
- అక్రమాస్తుల కేసులో అరెస్ట్ చేసిన పోలీసులు



**చట్టం, హైదరాబాద్:** ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో శనివారం ఏసీబీ అధికారులు కాళేశ్వరం ఈఎన్సీ భూక్యా హరిరామ్‌పై శనివారం కేసు నమోదు చేశారు. ఈ మేరకు అర్ధరాత్రి ఆయనను న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టగా.. 14 రోజల పాటు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. దీంతో హరిరామ్‌ను పోలీసులు నేరుగా అక్కడి నుంచి చంచల్‌గూడ జైలుకు తరలించారు. తనిఖీల్లో భాగంగా ఏసీబీ అధికారులు హరిరామ్‌కు చెందిన ఇళ్లు, కార్యాలయాల్లో, బంధువుల నివాసాల్లో ఏక కాలంలో 14 చోట్ల సోదాలు నిర్వహించారు. దాదాపు ఆయన పేరు మీద రూ.200 కోట్ల ఆస్తులు ఉన్నట్లుగా గుర్తించారు. అందులో మర్కూక్ మండలంలో 28 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అదేవిధంగా పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో విలువైన స్థలం ఉన్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని షేక్‌పేట్, కొండాపూర్ ప్రాంతాల్లో విల్లాలు, మాదాపూర్, శ్రీనగర్‌కాలనీ, నార్సింగ్ ప్రాంతాల్లోని అపార్ట్‌మెంట్లలో విలువైన ఫ్లాట్లు కూడా ఉన్నాయి. పటాన్‌చెరులో 20 గుంటల భూమి, శ్రీనగర్ కాలనీలో రెండు ఇండిపెండెంట్ ఇళ్లు ఉన్నట్లుగా నిర్ధారించారు. బొమ్మలరామారంలో 6 ఎకరాల్లో ఫామ్‌హౌజ్, మామిడి తోట, కొత్తగూడెంలో నిర్మాణంలో ఉన్న భవనం, కుత్బుల్లాపూర్, మిర్యాలగూడలో ప్లాట్లు ఉన్నాయి. బీఎండబ్ల్యూ సహా రెండు కార్లు, విలువైన బంగారు ఆభరణాలు, బ్యాంకు డిపాజిట్లను ఏసీబీ అధికారులు గుర్తించారు. ఆయా ఆస్తుల విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.200 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు.

## జీలం నది నీటిని వదిలిన భారత్

- పీవోకేకు పొంచి ఉన్న వరద ముప్పు



**చట్టం, కశ్మీర్:** పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు వరదల ముప్పు పొంచి ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి. భారత్ వైపు నుంచి ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరిగిపోయిందని స్థానికంగా ఉండే ఓ మీడియా పేర్కొంది. పహల్గాం ఉగ్రదాడిపై చర్యల్లో భాగంగా భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో భారత్ హఠాత్తుగా జీలం నది నీటిని దిగువకు నీరు విడుదల చేసిందని పాక్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ముజఫరాబాద్ సమీపంలో జీలం నదిలో నీటి మట్టం ఒక్కసారిగా కొన్ని అడుగులు పెరిగిపోయింది. దీంతో స్థానిక అధికారులు హట్టియాన్ బాలా అనే ప్రాంతంలో ఎమర్జెన్సీ ప్రకటించారు. అంతర్జాతీయ నీటి నిర్వహణ నిబంధనలకు ఇది విరుద్ధమని పేర్కొన్నారు. ఇది ముజఫరాబాద్‌కు 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. ప్రజలను నదీ తీరంలోకి వెళ్లొద్దని మసీదుల నుంచి హెచ్చరించారు. ఈ నది అనంతనాగ్ జిల్లా మీదుగా ప్రవహించి చకోథి ప్రాంతంలో పీవోకేలోకి చేరుతుంది. ఉగ్రవాదానికి పాక్ మద్దతు ఇవ్వడం లేదని తాము నమ్మేవరకు సింధూ జలాల ఒప్పందాన్ని పక్కన పెట్టేశామని భారత్ ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్‌లోని రిజర్వాయర్లలో పేరుకున్న బురదను తొలగించేందుకు దిగువకు నీటి విడుదలను ఈ ఒప్పందం ఆపుతుంది. ఎందుకంటే.. ఇప్పుడు నీరు దిగువకు విడుదల చేస్తే.. మళ్లీ నీరు నింపేందుకు ఆగస్టు వరకు ఎదురు చూడాల్సిందే. తాజాగా ఒప్పందం సస్పెన్షన్‌తో ఎప్పుడంటే అప్పుడు దిగువకు విడుదల చేసి.. తాజా నీటిని నింపుకొనే అవకాశం లభిస్తుంది.

# తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్



- 1969లో మూగబోయిన తెలంగాణ ఉద్యమానికి మళ్లీ జీవం పోశా
- ప్రాణాలకు తెగించి పోరాడి ప్రత్యేక రాష్ట్రం సాధించా: కేసీఆర్
- ప్రజలు దీవిస్తే.. పదేళ్లపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాం
- తెలంగాణకు ఇవాళ ఏం బీమారి వచ్చింది ?
- ఢిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు ఎన్నో హామీలిచ్చారు
- ఇప్పటికీ పించన్లు పెరగలేదు, రుణమాఫీ పూర్తి కాలేదు
- భూముల ధరలు ఎందుకు తగ్గాయి?
- వడ్లు కొనే దిక్కులేదు.. కల్లాల్లో రైతులు ఏడుస్తున్నరు
- 2014కు ముందున్న పరిస్థితులు మళ్లీ వచ్చాయి
- ఇకపై బయటకు వస్తా.. ప్రజల తరపున పోరాడతా
- పోలీసులకు చెబుతున్నా.. డైరీల్లో రాసుకోండి
- కేసులు పెడితే ఊకోం.. వచ్చేది మా ప్రభుత్వమే
- కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ఆపేయాలి
- ఎల్కతుర్తి సభలో గులాబీ అధినేత సంచలన కామెంట్స్

**చట్టం, హనుమకొండ:** తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ విలన్ నంబర్ 1 అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. 1956లో బలవంతంగా ఆంధ్రాతో కలిపింది జవహర్‌లాల్ నెహ్రూ అయితే ,1969లో తెలంగాణ ఉద్యమం వస్తే.. మళ్లీ కాంగ్రెస్ పార్టీ నిరంకుశంగా అణచివేసిందని విమర్శించారు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్ పార్టీయేనని వ్యాఖ్యానించారు. భారాస రజతోత్సవ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. తొలుత జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నిమిషం పాటు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వలసవాదుల విషకౌగిలిలో నలిగిపోతున్న నా భూమికి విముక్తి కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఒక్కడినే బయల్దేరానని అన్నారు. ఆ సమయంలో కొందరు వెటకారం చేశారని, అన్నింటినీ అధిగమించి పోరాడి తెలంగాణను సాధించానని చెప్పారు. ప్రజలు దీవిస్తే పదేళ్లపాటు ధగధగలాడే తెలంగాణను తయారు చేసుకున్నామన్నారు. "1969లో మూగబోయిన తెలంగాణ ఉద్యమానికి మళ్లీ జీవం పోశాను. కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసమైన జలదృశ్యం వేదికగా టీఆర్ఎస్ ఆవిర్భావం జరిగింది. ఉద్యమ జెండాను దించితే నన్ను రాళ్లతో కొట్టి చంపమని ఆనాడు చెప్పాను. 60 ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ ప్రజలు ఎన్ని బాధలు పడ్డారో నాకు తెలుసు. ఆనాడు కాంగ్రెస్, టీడీపీలో ఉన్న నేతలు పదవుల కోసం పెదాలు మూసుకొని కూర్చున్నారు. శాసనసభలో తెలంగాణ అనే పదమే ఉపయోగించవద్దని రూలింగ్ ఇచ్చారు. తెరాస ఏర్పాటు తర్వాత మలిదశ ఉద్యమం ఉద్ధృతమైంది. సాగరహారం, వంటావార్పు, సకలజనుల సమ్మె వంటి కార్యక్రమాలతో ఉద్యమాన్ని ఉద్ధృతం చేశాం. సాధించుకున్న తెలంగాణలో ప్రజలు దీవించి పదేళ్లపాటు అవకాశమిస్తే.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాం. ప్రాజెక్టులు నిర్మించి సాగుభూమిని గణనీయంగా పెంచాం. మూడేళ్లలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాం. అద్భుతమైన తెలంగాణను నిర్మించుకున్నాం. పంజాబ్‌ను తలదన్నేలా పంటలు పండే రాష్ట్రాన్ని నిర్మించుకున్నాం. షేర్‌షా కాలం నుంచి స్వాతంత్ర్యం వచ్చే వరకు రైతుల నుంచి ఎన్నో పన్నులు వసూలు చేశారు. వారి నుంచి పన్నులు వసూలు చేసిన వారే తప్ప.. వారికి మేలు చేసిన వాళ్లు లేరు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకున్న నాథుడు లేడు.

**సంక్షేమ పథకాలు..**

రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు రైతుబంధు పథకం తీసుకొచ్చాను. రైతుబీమా అమలు చేసి రైతు కుటుంబాలను ఆదుకున్నాం. బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు పథకం నిరాటంకంగా అమలైంది. వానాకాలం, యాసంగి పంటలకు సకాలంలో రైతుబంధు జమచేశాం. ఎన్నికల అజెండాలో చెప్పని ఎన్నో పథకాలను అమలు చేశాం. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణ లక్ష్మి, చేపల పెంపకం వంటివి అమలు చేశాం. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించి ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చేశాం. రాష్ట్రంలో 3 మాత్రమే ఉన్న వైద్య కళాశాలల సంఖ్యను 33కి పెంచాం.

**రాష్ట్రానికి రోగమొచ్చింది..**

ఎన్నో అద్భుతాలు సాధించుకున్న తెలంగాణకు ఇవాళ ఏం బీమారి వచ్చింది. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ముందు ఎన్నెన్నో చెప్పారు. ఢిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు ఎన్నో హామీలిచ్చారు. పింఛను రూ.2 వేలు ఉంటే కాంగ్రెసోళ్లు రూ.4 వేలు వేస్తామన్నారు. మేం రైతుబంధు రూ.10 వేలు ఇస్తే.. రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది. చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్నారు. రూ.2 లక్షల రుణమాఫీని ఒక్క సంతకంతో రద్దు చేస్తామని చెప్పారు. కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తామన్నారు. ఇప్పటికీ పింఛన్లు పెరగలేదు, రుణమాఫీ పూర్తి కాలేదు. ఎన్నో మాటలు చెప్పి ప్రజలను ఏమార్చారు. ఉచిత బస్సులు పెట్టి మహిళలు జుట్లు పట్టుకొని కొట్టుకునే పరిస్థితి తెచ్చారు. ప్రతి చెడు విషయానికి కేసీఆర్ కారణమని చెబుతున్నారు. మమ్మల్ని ఎవరూ నమ్మడం లేదు.. అప్పు పుడతలేదని దివాలా మాటలు మాట్లాడుతున్నారు. హామీల గురించి అడిగితే.. సంక్రాంతి, మార్చి అంటూ గడువులు చెబుతున్నారు. నా కళ్లముందే తెలంగాణ ఇలా అయిపోతుంటే దుఃఖం వస్తోంది. మళ్లీ కరెంట్ కోతలు, మోటార్లు కాలిపోయే రోజులు వచ్చాయి. కేసీఆర్ మంచిగా ఇచ్చిన కరెంట్‌కు ఇవాళ ఏమయిందని అడుగుతున్నాం. భూముల ధరలు ఎందుకు తగ్గాయి? నీళ్లు ఎక్కడికి పోయాయి? వడ్లు కొనే దిక్కులేదు.. కల్లాల్లో రైతులు ఏడుస్తున్నారు. 2014కు ముందున్న పరిస్థితులు మళ్లీ వచ్చాయి" అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

**పోలీసులకు వార్నింగ్**

"ప్రభుత్వాన్ని సామాజిక మాధ్యమాల్లో ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వారిపై పోలీసులు కేసులు పెడుతున్నారు. పోలీసులకు చెబుతున్నా..డైరీల్లో రాసుకోండి.. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆపడం ఎవరి తరమూ కాదు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. బీఆర్ఎస్ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు. కార్యకర్తలకు బీఆర్ఎస్ లీగల్ సెల్ అండగా ఉంటుంది. ఈ ప్రభుత్వం అన్ని విషయాల్లో విఫలమైంది.

### ప్రజల తరపున పోరాడతా

"పాలన చేతకాక రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించారు. 80--90శాతం పూర్తయిన ప్రాజెక్టులను పూర్తి చేయకుండా పక్కన పెట్టారు. పేద మహిళల కోసం తీసుకువచ్చిన కేసీఆర్ కిట్ పథకం కూడా బంద్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కొన్నాళ్లు సమయం ఇవ్వాలని ఇన్నాళ్లు బయటకు రాలేదు. ఇప్పటి నుంచి బయటకి వస్తా.. అందరి తరపున పోరాడతా. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి తెలివితో పని చేయాలి. ఎక్కడ పోగొట్టుకున్నామో మళ్లీ అక్కడే సాధించాలి. మాట్లాడితే బీఆర్ఎస్ పై నిందలు వేస్తున్నారు. భూములు అమ్మొచ్చు.. అభివృద్ధి చేయొచ్చు కానీ, ఏది అమ్మాలో విచక్షణ ఉండాలి. ఎక్కడైనా యూనివర్సిటీ భూములు అమ్ముతారా?" అని కేసీఆర్ ప్రశ్నించారు.

## డీఎల్ఎఫ్ ఫుడ్ స్ట్రీట్ తరలింపునకు లైన్ క్లియర్

- నెల రోజుల్లో క్లోజ్ కానున్న ఫేమస్ ఫుడ్ స్ట్రీట్
- ఐటీసీ కోహినూర్ ఏరియాకు తరలింపు



**చట్టం, హైదరాబాద్:** సిటీలో నైట్ టైమ్ ఫుడ్‌కి గచ్చిబౌలిలోని డీఎల్ఎఫ్ ఫుడ్ స్ట్రీట్ ఫేమస్. సిటీలోని ఐటీ, ఇతర ఉద్యోగులకు రాత్రి వేళలో ఆహారానికి ఇది ఒక మంచి హాట్‌స్పాట్. 200కు పైగా స్టాళ్లతో దాదాపు కిలోమీటరు విస్తీర్ణంలో ఉన్న డీఎల్ఎఫ్ ఫుడ్ స్ట్రీట్‌లో టిఫిన్స్ నుంచి బిర్యానీ దాకా.. చాట్ నుంచి జూసుల వరకు అన్నీ దొరుకుతాయి. దీంతో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఇక్కడ తినడానికి ఆసక్తి చూపిస్తుంటారు. అయితే.. ఎంతోమందికి ఇష్టమైన ఈ డీఎల్ఎఫ్ ఫుడ్ స్ట్రీట్ నెల రోజుల్లో మూతపడనుంది.ఇందుకు కారణం.. గచ్చిబౌలిలో జరుగుతోన్న రోడ్డు విస్తరణ పనులే. రాత్రి వేళలో డీఎల్ఎఫ్ ఫుడ్ స్ట్రీట్‌కు పెద్ద ఎత్తున జనం తరలిరావడంతో గచ్చిబౌలి పరిసరాల్లో భారీగా ట్రాఫిక్ ఏర్పడుతోంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలిలో రోజురోజుకు వాహనాల రద్దీ పెరిగిపోతుండటంతో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారు. డీఎల్ఎఫ్ ఫుడ్ స్ట్రీట్‌ను తొలగించబోతున్నట్లు ఇప్పటికే షాప్ ఓనర్లకు అధికారులు సమాచారం అందించారు. ఒక నెల రోజుల్లో రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నారు. అయితే.. ఈ తరలింపు ప్రణాళికలో భాగంగా డీఎల్ఎఫ్ స్ట్రీట్ ఫుడ్‌లోని దుకాణాలను ఐటీసీ కోహినూర్ రోడ్డు చివరన ఉన్న ఒక మైదానానికి తరలించడానికి తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) సన్నాహాలు చేస్తోంది. 23 వారాల్లో ఇక్కడ వీధి వ్యాపారుల కోసం ఏర్పాట్లు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇక్కడ అమ్మేవారికి నెలవారీ అద్దెలు, ఐడీలతో నియమించబడిన స్థలాలు ఇవ్వబడతాయని తెలిపారు.

## దక్షిణాదిలో బీజేపీ జెండా ఎగురవేస్తాం


- ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణ, కర్నాటక, తమిళనాడులో మాదే విజయం
- అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే బీజేపీ ప్రభుత్వ పాలన సాగుతోంది
- బీఆర్ అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చిన ప్రభుత్వం బీజేపీ
- విజయవాడ సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన కామెంట్స్



**చట్టం, విజయవాడ:** ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలంగాణ, కర్నాటక, తమిళనాడులో బీజేపీ జెండా ఎగురవేస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విజయవాడలో పర్యటించారు. తొలుత ఎస్ కన్వెన్షన్ లో ప్రధాని మోదీ మన్ కీ బాత్ ను విన్నారు. అనంతరం అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా జరిగిన మేధావుల సదస్సులో కిషన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. మోదీ నాయకత్వంలో దక్షిణ భారత దేశానికి ఎలాంటి అన్యాయం జరగబోదన్నారు. రాబోయే రోజుల్లో ఇక్కడి ప్రజలకు మేలు చేసి, వారి గుండెల్లో చోటు సంపాదించి దక్షిణాదిన బీజేపీ జెండా ఎగురవేస్తామన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రిలయన్స్ , అదానీ, టాటా వచ్చారని.. వారి చేతిలోనే దేశ సంపద ఉందని ఇప్పుడు రాహుల్ గాంధీ చెప్పడం శోచనీయం అన్నారు. మొదటిసారి మోదీ ప్రధాని అయ్యాక రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన అభివృద్ధి పోటీ వచ్చిందని, దీన్ని చూసి ఓర్వలేక కాంగ్రెస్, కమ్యూనిస్టులు బీజేపీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ఆరోపించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చిన ప్రభుత్వం బీజేపీ అని గుర్తు చేశారు. భారతదేశం కులం, మతం పేరిట విడిపోవాలని ఆయన ఎప్పుడూ కోరుకోలేదన్నారు. ప్రజలంతా కలసికట్టుగా ఉండాలని ఆయన ఆకాక్షించారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే బీజేపీ ప్రభుత్వం పాలన చేస్తోందని అన్నారు. త్వరలో ముంబైలో భారీ అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పుతామని చెప్పారు. అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభించడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మే 2న రాష్ట్రానికి రానున్న సందర్భం పురస్కరించుకొని విజయవాడలోని రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో పార్టీ కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు, సభ నిర్వహణపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్‌యాదవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు గారు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ , పార్టీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ తో కలసి బీజేపీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు

## పహల్గాం ఉగ్రవాదులను వదిలిపెట్టం

- వారికి అత్యంత కఠినమైన శిక్ష విధిస్తాం
- ఈ దాడి అందర్నీ ఎంతగానో కలచివేసింది
- ప్రతి భారతీయుడు కోపంతో రగిలిపోతున్నాడు
- జమ్మూకశ్మీర్ పురోగతిని చూసి ఓర్వలేకే ఈ దుశ్చర్య
- దేశంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాల్సిన సమయం వచ్చింది
- 'మన్ కీ బాత్' 121వ ఎపిసోడ్ లో ప్రధాని మోదీ కామెంట్స్



**చట్టం, న్యూఢిల్లీ:** మనసులో మాట పేరుతో ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే 'మన్‌కీ బాత్' కార్యక్రమం 121వ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దాడి తనను ఎంతగానో కలచివేసిందని.. ప్రతి భారతీయుడు కోపంతో రగిలిపోతున్నాడని అన్నారు. దేశంలో ఎన్నో మతాలు, కులాలు, భాషలు ఉన్నప్పటికీ.. ప్రజలంతా బాధితులకు అండగా నిలిచారని.. ఇదే భారత్‌లో ఉన్న గొప్పదనమని కీర్తించారు. జమ్మూకశ్మీర్ సాధిస్తున్న అద్భుత పురోగతిని చూసి ఓర్వలేకే.. ఉగ్రవాదులు అమాయకులపై దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. "జమ్మూ కశ్మీర్‌లో శాంతిని స్థాపించేందుకు భారత ప్రభుత్వం కృషి చేస్తోంది. పాఠశాలలు, కళాశాలలు తెరుచుకుంటున్నాయి. యువత ఉద్యోగాల వైపు వెళ్తున్నారు. ప్రజాస్వామ్యం బలపడుతోంది. పర్యాటకం పెరుగుతోంది. ఇదంతా చూసి మన శత్రువులు ఓర్చుకోలేకపోయారు. కశ్మీర్‌ను మరోసారి నాశనం చేయాలనుకున్నారు" అని మోదీ పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని.. దాడికి పాల్పడిన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధిస్తామని ప్రధాని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదంపై చేస్తున్న యుద్ధంలో దేశ ఐక్యత, 140 కోట్లమంది ప్రజల మద్దతు భారత సైన్యానికి అతిపెద్ద బలమని పేర్కొన్నారు. మనలో ఉన్న ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ దాడిని భారత ప్రజలు ఒకే గొంతుతో వ్యతిరేకించడాన్ని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయన్నారు. భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. దేశంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాల్సిన సమయం వచ్చిందని మోదీ అన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా వారిని బయటకు లాగుతామని.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నవారి వెన్ను విరుస్తామని హెచ్చరించారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# భారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత: మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి

**చట్టం, ఇబ్రహీంపట్నం:** రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకమై పార్టీలకతీతంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని హక్కులను కాపాడుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహనికి పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ ర్యాలీలలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ..ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరచిన దాని ప్రకారం బడుగు బలహీన వర్గాలతో పాటు దళిత గిరిజనులకు రిజర్వేషన్లతో పాటు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సమాన వాటా కల్పించాలని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. దీంతో పాటే ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కూడా ఆనాడు ఇందిరాగాంధీ హయాంలోనే పొందుపరిచినట్లు గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంతోనే దేశంలో, రాష్ట్రంలో పేద ప్రజలకు, దళిత గిరిజనులకు న్యాయం జరుగుతుందని వివరించారు. రాజ్యాంగం రక్షణ కోసం గ్రామస్థాయి నుండి యువకులు, ప్రజలు చైతన్యం కావాలని ఆయన కోరారు.



భారతదేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుందని గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుందన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాల రాస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాలరాస్తూ కట్టు, బొట్టు, తిండి, పూజ అన్నిటి పైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారని విమర్శించారు. అంతే కాకుండా ఇటీవల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో రాజ్యాంగాన్ని, రాజ్యాంగ సృష్టికర్త అయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారిని ఘోరంగా అవమానించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడి పైన ఉంది అన్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండలం లోని చెర్లపటేల్ గూడ, తుర్కగూడ, కప్పపహాడ్, తులేకలాన్ గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో గ్రామస్తులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ నందగిరి గిరిధర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, రాచర్ల వెంకటేశ్వర్లు, ఈ సి. శేఖర్ గౌడ్, భూపతిగళ్ళ మహిపాల్, కొత్త కుర్మ శివకుమార్, మంఖాల దాసు, కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి, మంఖల కరుణాకర్, మస్కు నర్సింహా, గులాం అక్బర్, సుబ్బురు పాండు, ముత్యాల రాజశేఖర్, దారు రాఘవేందర్, ఎన్ను భరత్ రెడ్డి, మడుపు సాయితేజ, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శులు లిక్కి వెంకట్ రెడ్డి, కాయల శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షులు హనుమండ్ల ఆనంద్,సేవాదళ్ మండల్ అధ్యక్షులు గౌరిగే నర్సింహా, గుజ్జుల శ్రీధర్, పూజారి రాకేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సికిందర్, రాఘవ, జయప్రకాశ్, ఎన్ఎస్ యుఐ నాయకులు కార్తిక్, అయాన్ పటేల్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా పద్మశాలి సంఘం 49వ తర్వా ఎన్నికలు



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాదు నగరంలోని వినాయక్ నగర్ లో పద్మజ్యోతి పద్మశాలి సంఘం 49 వ తర్వా ఎన్నికలు ఆదివారం సాయంత్రం ఏకగ్రీవంగా జరిగాయి.. అధ్యక్షులుగా అంకం రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా గజం సుదర్శన్, కోశాధికారిగా సుప్పల వెంకట లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా కార్యవర్గాన్ని త్వరలోనే సంఘ సమావేశం ఏర్పాటు చేసి ఎన్నుకుంటామని నూతన అద్యక్షులు అంకం రాజేందర్ చెప్పారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ప్రముఖ న్యాయవాది తడక యాదగిరి నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు.

## ధర్పల్లి గ్రంథాలయంలో వైఫై ,కూలర్ ఏర్పాటు



**చట్టం ధర్పల్లి:** ధర్పల్లి మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో ఆదివారం జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి ఆదేశాల మేరకు గ్రంథ పాలకుడు m. కిషన్ ఆధ్వర్యంలో వైఫై కూలర్ ను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేశారు. పాఠకుల సౌకర్యార్థ కోసం వైఫై, ఎండలు మండుతున్నందున, చల్లదనం కోసం కూలర్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అంతకుముందు ఐదు లక్షల రూపాయలతో గ్రంథాలయంలో మౌలిక వసతులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిన్న బాలరాజ్, సింగల్ విండో చైర్మన్ చిన్నారెడ్డి,సిహెచ్ నరసయ్య , ఎం గంగారెడ్డి, సిహెచ్ శ్రీనివాస్ ,బాలు నాయక్, అబ్దుల్ హమీద్,పోతరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు 159వ విశ్వశాంతి అష్టోత్తర శత కుండాత్మక కార్యక్రమం



**చట్టం, కుబీర్ :** నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రంలో సోమవారం 159వ విశ్వశాంతి అష్టోత్తర శతకుండాత్మక 108 గుండాలతో విఠలేశ్వర ఆలయంలో అఖిలభారత శ్రీ హనుమదీక్ష సేవా సమితి భైంసా, కుభీర్ విభాగ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించబోయే హనుమాన్ మహా యజ్ఞానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని హనుమాన్ స్వాములు తెలిపారు. అఖిలభారత హనుమదీక్ష పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామి పర్యవేక్షణలో కార్యక్రమం జరగనుంది అన్నారు. ఉదయం 8 గంటల నుంచి మాలధారణ, నగర సంకీర్తన, అభిషేకం అర్చన, పూర్ణాహుతి, బిక్ష ప్రసారం చేపట్టానున్నారు.

## వరంగల్ బయలుదేరిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు



**చట్టం, నసురుల్లాబాద్ :** టిఆర్ఎస్ పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో వరంగల్లో నిర్వహించే భారీ బహిరంగ సందర్భంగా కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల నాయకులు గుడిసెల నర్సింలు గౌడ్, ఆధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు ఆయన సందర్భంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో, పార్టీ ఆవిర్భావ దినోత్సవని పుష్కరించుకొని, గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వరంగల్లో నిర్వహించిన భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున, బయలుదేరారు. ఈ కార్యక్రమంలో, సీనియర్ నాయకులు గుడిసెల నర్సింలు గౌడ్, టేకుర్ల సాయిలు, అల్లం గంగారం, వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో బయలుదేరారు.

## రజతోత్సవ సభకు భారీగా తరలి వెల్లిన బిఆర్ఎస్ కార్యకర్తలు



**చట్టం, రామాయంపేట :** వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న రజతోత్సవ బహిరంగ సభకు మండల వ్యాప్తంగా పలు వాహనాల లో భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు. తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు, ఎంతో ఆనందంతో బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లారు. ప్రతి గ్రామంలో పార్టీ జెండాలు ఎగరవేసి జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి బానపురం కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మైలారం బాబు, ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పాలనపై విసిగిపోయి నమ్మకం లేని పాలన అని మళ్లీ కెసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

## జర్నలిస్టుగా మాత్రమే కాదు... సేవాకార్యంలో కేపీకే ప్రత్యేకత



- కేపీ దంపతులకు ఘన సన్మానం
- వివిధ సంఘాల ఆధ్వర్యంలో కోట మైసమ్మ ఆలయంలో సత్కార కార్యక్రమం

**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** ప్రజాసేవే లక్ష్యంగా నిష్కల్మషంగా జర్నలిజం చేస్తున్న షాద్‌నగర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు ఎండి ఖాజాపాషా (కేపీ), ఆయన సతీమణి శ్యామల దంపతులను ఆదివారం ఘనంగా సన్మానించారు. కోట మైసమ్మ ఆలయం ప్రాంగణంలో అమావాస్యను పురస్కరించుకుని నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఈ సత్కారం జరిగింది.ఈ సందర్భంగా ఆలయంలో హోమం, పల్లకీ సేవ, అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. దాత శ్రీరామ వెంకటేశం దంపతుల సహకారంతో అన్నవితరణ చేపట్టారు. అనంతరం నిర్వహించిన సభలో రైతు కాలనీ సంక్షేమ సంఘం, విష్ణు సహస్రనామ మండలి, కోట మైసమ్మ సేవ సమితి, బీసీ సేన ప్రతినిధులు పాల్గొని కేపీ దంపతులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రసంగించిన నాయకులు మాట్లాడుతూ--- జర్నలిస్టుగా కాకుండా సామాజిక, ఆధ్యాత్మిక రంగాల్లో కేపీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఇటీవల విజయవాడలో మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎల్వీ రమణ చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్టుగా అవార్డు అందుకున్న నేపథ్యంలో ఈ సన్మానం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.కుల, మతాలకు అతీతంగా ప్రజాసేవ చేస్తూ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పేదలకు సహాయపడుతూ, సమాజంలో మార్పు కోసం కృషి చేస్తుండటం కేపీ ప్రత్యేకత అని వారు తెలిపారు. తన అక్షరాల ద్వారా సమాజానికి సేవలందిస్తున్న జర్నలిస్టుగా మాత్రమే కాకుండా, నటుడిగా, గాయకుడిగా, రచయితగా, సామాజిక సేవకుడిగా కేపీ పాత్ర ఎనలేనిదని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పటోళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, శుక్రవర్ధన్ రెడ్డి, మల్లేశ్ గౌడ్, రామచంద్రయ్య, డాక్టర్ బుచ్చయ్య, నారాయణరెడ్డి, గోపాల్ రెడ్డి, కార్తీక్ గౌడ్, సంపత్, మురళీమోహన్, ఆలయ పూజారి మొగలిగిద్ద విట్టల్ రావు,అలాగే విష్ణు సహస్రనామ మండలి సభ్యులు శివ నాగయ్య, స్వరాజ్ బాబు, నక్క నరసింహులు, గుబ్బ జనార్ధన్, మాణిక్యం, వెంకటేశం, సువర్ణ, సునీత, ధన లక్ష్మి, యాదయ్య, లక్ష్మీదేవి, బీసీ సేన అధ్యక్షురాలు వర లక్ష్మి భాస గోపాల్, చౌదరిగూడ మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఔరా అనిపించే పాండవుల గుట్ట అందాలు..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం నారాయణపురం రావులపల్లి శివారులోని ప్రకృతి రమణీయంగా ఉన్న పాండవుల గుట్టలు చూపరులను కనువిందు చేస్తాయి. హనుమకొండ భూపాలపల్లి ప్రధాన రహదారికి సుమారు కిలోమీటర్ దూరంలో ఉన్న పాండవుల గుట్టలు ఆకర్షణీయంగా ఉండి గుట్టల మీద గుట్టలు పేర్చినట్లు అందరిని కట్టిపడేస్తూ నిత్యము పాండవుల గుట్టకు పర్యాటకులు వచ్చేలా అందరినీ మైమరింపుకు గురిచేస్తున్నాయి. పురాతన కాలంలో ఏర్పడినటువంటి ఈ గుట్టలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణ లేక నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. గతంలో పాండవుల గుట్ట అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేస్తామని చెప్పిన పాలకులు వాటిని ఆదమరిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బొర్రా గుహలను తలపించే విధంగా రేగొండ మండలంలోని రావులపల్లె శివారులో గల ఈ పాండవుల గుట్టలు నిజంగా చూపరు లకు కనువిందు చేస్తూ ఔరా అనిపిస్తాయి. ప్రతి శని ఆదివారాల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి పాండవుల గుట్టలకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు చేరుకొని ఇక్కడ విడిది చేస్తారు. ముఖ్యంగా రాక్ క్లైమ్బింగ్ పాండవుల గుట్టలో ప్రసిద్ధి. ఇక్కడికి వెళితే చెప్పరాని అనుభూతి. చుట్టూ పచ్చని పకృతి తో, బిన్న రకాల పక్షుల కిలకిల రావాలుతో వీనుల విందు చేస్తూ అద్భుతమైన సోయగాలతో కట్టిపడేసే ఈ గుట్టలను ప్రభుత్వం అన్ని విధాలా అభివృద్ధి చేయాలి. ఎదురు పాండవులు వేసి వున్న రాతి చిత్రాలు అతి పురాతన మయినవి. ఈ చిత్రాలు ఏడు అడుగుల పొడవు వున్నాయి. ఇక్కడి గొంతెమ్మ గుహలోచేతి ముద్రలు, లిపులు ఉన్నాయి. ముదురు ఎరుపు రంగు లోకుడి చేతి ముద్రలు వున్నాయి. గుహ బయట వీరుల యుద్ధ సన్నివేశం చిత్రించబడి ఉంది. దీని గీతలు, రంగు ను బట్టి ఈ బొమ్మ పూర్వ కాలం నాటిదని తెలుస్తూ ఉంది. పాండవుల గుట్ట లోముఖ్యంగా ఎదురు పాండవులు, పోతి రాజు చెలిమే, మేకల బండ, ముంగిస బండ, తుపాకుల గుండు, చూడాల్సిన ప్రాంతాలు. ఇక్కడ ఆరు, ఏడు శతాబ్దాల నాటి లిపితో రాసిన రాతలు కనిపిస్తాయి. మధ్య ప్రదేశ్ లోని బింబెత్క గుహల లోని రాతి చిత్రాలకన్న పురాతనమైనవి గా



భావిస్తూ వున్నారు. ఈ గుట్టలు సుమారు మూడు వేల ఎకరాల విస్తీర్ణంలో వున్నట్లు తెలుస్తోంది.ఇవి సున్నపు రాతి గుట్టలు. ఉలితో చెక్క కుండానే ఈ రాళ్లు శిల్పాల రూపాలుగా మారాయి. సింహం, మొసలి, మనిషి ముఖం, రామ చిలుక, నంది ఇలా పలు ఆకృతులలో కనిపిస్తూ కనువిందు చేస్తాయి. ఈ జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు సెలవు దినాలలో కుటుంబ సభ్యుల తో వెళ్లి సరదాగా గడుపుతారు.చుట్టూ పక్కల ఉన్నత, పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులు కూడా ఇక్కడికి వచ్చి ఎంజాయ్ చేస్తారు.పక్కనే రామన్న గూడెం తండా, జూబ్లీ నగర్ గ్రామాలు ఒక వైపు, మరో పక్క కొత్త పల్లి,గ్రామం వుంది. గతంలో ఇక్కడ హోటల్ వుండేవి. ప్రస్తుతం మూత పడింది.కొత్త పల్లి రహదారి నుండి పాండవుల గుట్ట కి వెళ్ళే రోడ్డు పూర్తిగా దెబ్బతింది. మరమ్మత్తు చేయాలని, కనీస వసతులు కల్పించాలని మనవి. ప్రభుత్వం, స్థానిక శాసన సభ్యులు పాండవుల గుట్టలును అభివృద్ధి చేయాలి. కామిడి సతీష్ రెడ్డి జయ శంకర్ భూపాలపల్లి జిల్లా...9848445134..

## అక్రమంగా తరలిస్తున్న పది ఇసుక ట్రాక్టర్లను పట్టివేత..



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో తేదీ 26 .04. 2025 రోజున నైట్ అస్గుల్ గ్రామ శివారులోని మంజీర వాగు నుండి పది ట్రాక్టర్లు ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా కందరుపల్లి చౌరస్తా నందు బిచ్కుంద పోలీసు వారు పట్టుకోవడం జరిగింది ఇట్టి పది వాహనాల పైన కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని ఎస్ఐ మోహన్ రెడ్డి తెలిపారు .

## భూ భారతి చట్టం రైతు అవగాహన సదస్సును విజయవంతం చేయండి



**చట్టం మద్నూర్:** ఈనెల 29వ తేదీన మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు మద్నూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి చట్టం 2025 కల్పిస్తున్న హక్కులపై రైతులకు అవగాహన కోసం సదస్సు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంత రావు అదే విధంగా బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి గార్లు ముఖ్య అతిథులు గా వస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు మండల రైతులు వచ్చి చట్టంను అవగాహన చేసుకోవాలని తహసిల్దార్ కోరారు.

## ధన్నూర్ గ్రామంలో డా:బిఆర్ అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలు



**చట్టం మద్నూర్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం ధన్నూర్ గ్రామంలో డా:బిఆర్ అంబేద్కర్ గారి 134 వ పుట్టిన రోజును పురస్కరించుకుని... భీమ్ జయంతి కార్యక్రమం ఘనంగా జరుపుకోవడం జరిగింది, కార్యక్రమం లొ గ్రామ పెద్దలు ,జై భీమ్ యూత్ వారు మరియు గ్రామ ప్రజలు సంతోషంగా పాల్గొనడం జరిగింది... జయంతి కార్యక్రమంలో పెద్దలు మాజీ సర్పంచ్ దేవిదాస్ పటేల్ మరియు ప్రకాష్ పటేల్,మధుకర్ పటేల్, అథితులుగా వచ్చిన రాహుల్ వాగ్మారే, ముగులజీ వాగ్మారే,సురేష్ మనకరే, మాట్లాడుతూ... డా:బిఆర్ అంబేద్కర్ గారు భారత రాజ్యాగం ద్వారా దేశ ప్రజలను ప్రాథమిక హక్కులను, స్వేచ్ఛ, సౌభ్రాతుత్వం, సమానత్వం ఇవ్వడం జరిగిందని గుర్తుచేయడం జరిగింది... ప్రజలందరూ హక్కులు అనుభవిస్తూ బాధ్యతగా మెలగాలని కోరడం జరిగింది.... కార్యక్రమంలో జై భీమ్ అస్సోసియేషన్ దిగంబర్ సంకే,నర్సింగ్ సక్పాల్ డా:దేవిదాస్ సక్పాల్,మిలింద,సంగ్రామ్ సంకే,దేవిదాస్ సక్పాల్,అనిల్ సక్పాల్,మాధవ్ సంకే...పాల్గొనడం జరిగింది

## రమణ కుటుంబానికి షబ్బీర్ అలీ చేయూత



**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హిందూ పత్రిక ఫోటోగ్రాఫర్ రమణకు ప్రభుత్వ సలహాదారు, నిజామాబాద్ అర్బన్ ఇంచార్జీ షబ్బీర్ అలీ రూ. 25 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ నగదును రమణ సతీమణి కి ఈరోజు (27న) ఉదయం అందించడం జరిగింది. హిందూ పత్రిక రెసిడెన్సీ ఎడిటర్ రవిరెడ్డి సూచన మేరకు షబ్బీర్ అలీ ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు షబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజె ఐజెయూ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్, యూనియన్ ప్రతినిధులు అహ్మద్ అలీఖాన్, ధనుంజయ్, గోవిందరాజు, రతన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ లేకుండా తెలంగాణను ఊహించలేం..




**చట్టం, శంషాబాద్ :** తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛా స్వాతంత్రాన్ని సాధించిన పార్టీ బీఆర్ఎస్ అని " చౌదరిగుడా గ్రామ కమిటీ అధ్యక్షులు కొమ్ము గోపాల్ అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చౌదరిగుడ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో వరంగల్ సభకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా... చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాదు, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను సంరక్షించింది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. పదేండ్లు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపి దేశానికి దిక్సూచిగా నిలిపింది బీఆర్ఎస్ పార్టీ. బీఆర్ఎస్ పార్టీ లేకుండా తెలంగాణను ఊహించలేమన్నారు. నేడు వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజల నుంచి వస్తున్న అపూర్వమైన ఆదరణను చూసి ఇతర పార్టీలు ప్రచారాలకు ఒడిగట్టాయి. ఈ సభ తప్పకుండా విజయవంతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతుల రమేష్, బక్క ప్రశాంత్, దర్శన్, జంగారావు, శ్రీశైలం, కుమార్, డేవిడ్, పెంటయ్య, రామ్, విజయ్, సుధాకర్, లక్ష్మణ్, శేఖర్, బాలు, సంతోష్, అశోక్, శివ, శ్రీనివాస్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అబిషేక్ సంకల్పం వెలకట్టలేనిది...



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** సమాజంలో సేవ చేయడం కన్నా గొప్ప అనుభూతి ఏది లేదని,సేవ చేయడం ద్వారా మన మనస్సుకు ఆనందం,సంతృప్తి కలుగుతుందనీ, తెలంగాణ రాష్ట్ర నేత్ర, అవయవ, శరీర దాతల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ్రెడ్డి మల్లా రెడ్డి అన్నారు అయిదు రోజుల క్రితం హన్మకొండలో రోడ్ ప్రమాదం లో కోమటి పల్లి గ్రామానికి చెందిన నామిండ్ల అబిషేక్ మరణించగా వారి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి వారి కుమారుని నుండి నేత్రలను హైదరాబాద్ ఎల్ వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి కళ్ళని దానం చేశారు వారి సంస్మరణ సభ వారి ఇంటిలో జరగగా నేత్ర శరీర అవయవ దాతల సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రం అంద చేశారు. పెండ్లి ఉపేందర్ రెడ్డి మరియు రాష్ట్ర వర్కింగ్ అధ్య క్షులు కోన్ రెడ్డి మల్లా రెడ్డి లు మాట్లాడుతూ సమాజ హితం కోసం,తమ తల్లి దండ్రులు కుటుంబ సభ్యులను ఒప్పించి,ఇద్దరి అంధుల చూపు కోసం అబిషేక్ నేత్రాలను దానం చేయించడం జరిగింది అని వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ప్రతి ఒక్కరూ సామాజిక స్ఫూర్తి తో తమ కండ్లను, అవయవాలను, శరీరాన్ని భావి తరాల వైద్యులను తయారు చేసేందుకు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి కమిషన్ల పైన ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదు

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్
- వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాలలో తడిసిన పంటను పరిశీలించడానికి, రైతులను పరామర్శించడానికి శ్రద్ధనంద్ గంజ్ లోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రైతులు పండించిన ప్రతి గింజ కొంటాం అని గొప్పలు పలికిన రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలులో పూర్తిగా విఫలం అయిందన్నారు. గత పదిహేను రోజుల నుండి తెలంగాణాలో అకాల వర్షాలకు రైతులు తమ పండించిన పంట నష్టపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని మండిపడ్డారు. రైతన్నలు పండించిన వరి పంట అమ్ముకోవడానికి నానా తంటాలు పడుతున్నారని అన్నారు, కొనుగోలు కేంద్రాలలో బస్తాల కోరత, హమాలీ కోరత, ట్రాన్స్ పోర్ట్ కి లారీల కోరత కారణంగా రైతన్నలు మండుటెండలో రోజుల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి ఉందన్నారు. ఇందూర్ జిల్లాలో ఇప్పటివరకు 40శాతం కూడా వడ్ల కొనుగోలు జరగలేదని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వానికి కమీషన్ల పైన ఉన్న శ్రద్ధ రైతుల పైన లేదని ఏద్దేవా చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం 500 బోనస్ అంత బోగస్ అన్నారు రైతు పండించిన పది రకాల పంటలకు బోనస్ ఇస్తానని కేవలం సన్న వడ్లకే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఏద్దేవా చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రైతులు నష్టపోకుండా వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఎటువంటి తరుగులు తీయకుండా, బస్తాల కోరత, హమాలీ కోరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రైస్ మిల్లర్ల సమస్య, కొనుగోను కేంద్రాలలో ఉన్న పలు సమస్యలపై జాయింట్ కలెక్టర్ తో ఎమ్మెల్యే గారు ఫోన్ లో మాట్లాడి త్వరతగతిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక భరోసాగా ఫసల్ భీమా యోజన అమలు చేస్తుంటే గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నారని అన్నారు తక్షణమే ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో AMC గంజ్ ఇంచార్జ్ శకుంతల, బిజెపి జిల్లా నాయకులు,

## అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం



**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం లోని ముద్దులు మండల పరిధిలో గన్నోర, బ్రమన్గాం గ్రామంలో విశ్వ భారతరత్న పరమ పూజ డాక్టర్ బాబాసాహెబ్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలో రాత్రి సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రమాబాయి చత్రపతి శివాజీ మహానుయుల జీవిత చరిత్రపై గాయకులు అర్జున్ గౌతమ్ భీమ్రావు నాగేష్ రాజేందర్ పాటలు పాడగా ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం ఉదయం పంచరంగుల నీలి జెండాలను గ్రామ సెక్రెటరీ కృష్ణ ఎగురవేసి పంచశీల త్రిశరన్ ప్రత్యేక వందన పూజలు చేపట్టి అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కొందరు కార్యక్రమంలో పాల్గొన్న కొందరు వార్తలు అంబేద్కర్ జీవిత చరిత్ర పై మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి ఎంత చెప్పినా తక్కువేనని సముద్రం లాంటి వ్యక్తి గల ప్రపంచంలోని అతిపెద్ద రాజ్యాంగం మన భారతదేశంలో లిఖించబడిన పెద్ద రాజ్యాంగం డాక్టర్ బాబాసాహెబ్ ద్వారా మనకు దక్కింది వారే లేకుంటే ఏమైపోయే వాళ్ళము ఏ చీకటి మింగును తను వెలుగై రాకుంటే 34 డిగ్రీలు చదివిన భారతదేశంలో ఏకైక వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈరోజు వారి అడుగుజాడల్లో నడుస్తున్నాము అంటే వారి చరిత్రను ప్రతి ఒక్కరు చదవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొందరు గుట్కా మట్కా మద్యపానం సేవిస్తూ యువకులు మధ్యలోనే మరణం చెందుతూ కుటుంబ సభ్యులకు అనాథులుగా చేస్తున్నారు బుద్ధుని చూపిన సన్మార్గంలో నడుస్తూ అంబేద్కర్ ఆశయాలను సాధిస్తూ వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. డీజే సౌండ్ మధ్య మహిళా పురుషులు నృత్యాలు చేస్తూ మా అన్నదాన కార్యక్రమం అనంతరం అందరూ సామూహికంగా నృత్యం చేస్తుంటే ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పోశెట్టి మనోహర్ దాస సంజీవ్ నారాయణ సునీల్ ముత్యం ఉపాసకులు ఉపాసికులు గ్రామస్తులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ మండల గ్రామాల వద్ద ప్రత్యేక పోలీస్ డ్రైవ్ ఆదివారం చేపట్టారు. మోటార్ వాహన చట్ట ప్రకారం వాహన యజమాని బాధ్యత వహించాలి, తల్లి దండ్రులు ఇట్టి విషయం గ్రహించాలనీ జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ లో బాగంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరుగులో మైనార్ డ్రైవింగ్ లపై తనిఖీలు నిర్వహించటం జరిగింది. అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో సుమారుగా 100 మైనార్ డ్రైవింగ్ కేసులు నమోదు, సుమారుగా 100 వాహనాలు మైనర్లు తల్లిదండ్రులు కలుపుకొని 296 మందికి అవినాష్ కుమార్ ఐపిఎస్ , ఏ.ఎస్పీ భైంసా రాజేష్ మీన , ఏ.ఎస్పీ నిర్మల్ స్వయంగా కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది. మంగళ వారం రెండవ విడత జిల్లా ప్రధాన కార్యాలయం లో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగును. పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు ప్రకటించిన సందర్భంగా పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్ద అని వాహన యజమానులు బాధ్యత వహించాలని , ఇట్టి విషయం తల్లిదండ్రులు గ్రహించాలని అని జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల తెలియజేసారు. మైనర్స్ కు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పై, వాహన యజమానులపై వాహన చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుంది అన్నారు. గత కొద్ది రోజులుగా మైనర్ పిల్లలు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పోలీసు తనిఖీల్లో పట్టుబడుతున్నారు, పట్టుబడ్డవారికి జరిమానాలు విధిస్తూ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాము అన్నారు, కేసులు నమోదు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొంటారు అన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల వారు అజాగ్రత్తగా అతివేగంతో వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడతారు అలాగే ఇతరులకు ప్రమాదాన్ని కలగజేస్తారు కావున పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వవద్దని ఎస్పీ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు. రోడ్డు భద్రత చర్యలు ప్రతిఒక్కరూ పాటించాలి అని కోరారు. యువత అడ్డగోలుగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల బారినపడి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు దుఃఖం పెట్టవద్దు అని కోరారు. పోలీసు జరిమానాలు విధించడం భద్రత చర్యల్లో భాగమని, మార్పుకోసమే అని తెలిపినారు, వాహనదారులు నిభందనలు ఉల్లంఘించి ఒక సారి జరిమానా కు గురైతే మళ్ళీ అలాంటి తప్పులు చేయవద్దు అని కోరారు.

## డీజీపీ చేతులు మీదుగా రివార్డు అందుకున్న సీఐ పెండ్యాల దేవేందర్



**చట్టం, మహబూబాబాద్ ప్రతినిధి :** వరంగల్ టాస్క్ ఫోర్స్ విభాగంలో విధులు నిర్వహించిన మహబూబాబాద్ టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ కు మాదకద్రవ్యాలు నిర్మూలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా రివార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు నిర్మూలనలో భాగంగా నాకు అవార్డు రావడం అవార్డుని తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీద నుంచి అందుకోవటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అలాగే యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి వారి భవిష్యత్తుకు బాటలు వేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఈ సందర్భంగా సిఐ పెండ్యాల దేవేందర్ యువతకు సందేశం ఇచ్చారు. సిఐ పెండ్యాల దేవేందర్ మాదకద్రవ్యాల నిర్మూలన రివార్డు అందుకున్నందుకు పలువురు ఉన్నత అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసన

**చట్టం, భైంసా :** జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసన తెలుపుతూ తీవ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి ప్రత్యేక క్యాండిల్ ద్వారా నిరసనలు తెలిపారు అశ్రు నివాళులు అర్పిస్తూ సముద్రమంత శోకంలో ఉన్న వారి కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ వాలేగం గ్రామం లో కాండిల్ లైట్ మార్చ్ నిర్వహించీడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అలాగే గ్రామ యువకులు అందరూ పాల్గొన్నారు జైశ్రీరామ్ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఆదేశాల మేరకు పాకిస్తాన్ కు చెందిన ప్రజలందరూ దేశాన్ని విడిచి తొందరగా వెళ్ళిపోవాలని వారి పౌరసత్వాన్ని కూడా రద్దు చేసే కాళ్ళు చేయకపోతే తీవ్ర పరిణామం ఉంటుందని అన్నారు.



## ప్రధానమంత్రి మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన ఎమ్మెల్యే



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** వర్ని చౌరస్తా 27వ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెల్డింగ్ నారాయణ స్వగృహంలో బిజెపి ఖిల్లా మండల నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రధానమంత్రి మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ విక్షించారు. ఈ సందర్భంగా భారతదేశ ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన సందేశాన్ని వివరిస్తూ 370 ఆర్టికల్ రద్దు తరువాత కాశ్మీర్ లో శాంతి భద్రత, విద్య వ్యవస్థ బలోపేతం, ప్రజాస్వామ్యం పటిష్టం, పర్యాటక రంగ అభివృద్ధి చూసి శత్రువులు జిర్ణించుకోలేక మరోసారి ద్వాంసం చేయాలనీ చూస్తున్నారని అన్నారు. పహాల్ గామ్ లో హిందువుల పై జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతి భారతీయుని రక్తం మరుగుతుందని ఉగ్ర దాడికి తప్పక జవాబు ఇచ్చి తిరుతాం అన్నారు ప్రపంచ దేశాలు అన్ని భారత్ వైపు ఉన్నాయని అన్నారు. ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణిచివేసే చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుస్తుందని ఇస్రో చంద్రయాన్ 2 విఫలం తరువాత కేంద్ర ప్రభుత్వం సహాయాసహకారంతో చంద్రయాన్ 3 విజయం ప్రపంచ దేశాలు భారత్ వైపు చూసేలా చేసింది అన్నారు. దేశంలో మారు మూల గ్రామాలలో ఉన్న చేతి వృత్తుల కళ రంగాలను కేంద్రం ప్రోత్సాహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంపు కొడుతున్న కుభీర్... రోగాల బారిన పడుతున్న ప్రజలు

- **చెత్త పేరుకుపోయి దుర్గంధాన్ని వెదజల్లుతున్న వైనం**
- **మురికి కాలువలు చెత్త కుప్పలపై పందులు స్వర విహారం**
- **నిరుపయోగంగా చేత్త సేకరణ వాహనాలు**
- **ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికార యంత్రాంగం**
- **నిధుల సాకుతో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు**



**చట్టం, కుబీర్ :** నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రమైన కుభీర్ లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఏ కాలనీలో చూసిన చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. పేరుకే మేజర్ గ్రామపంచాయతీ గ్రామంలో చూస్తే అన్ని సమస్యలే మురికి కాల్వలలో చెత్తా చెదారం నిండిపోయి తీవ్ర దుర్గంగాన్ని వెదజల్లుతున్నాయి. దుర్వాసనను భరించలేక స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. మేజర్ గ్రామ పంచాయతీలోనే పరిస్థితి ఇలా ఉంటే మారుమూల గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు నిధుల సాకుతో పంచాయతీ అధికారి పనులు చేయించడం లేదన్న ఆరోపణ లు తినిపిస్తున్నాయి.

**నిరుపయోగంగా చిత్త సేకరణ వాహనాలు :**

ప్రభుత్వం గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చెత్త సేకరణ వాహనాలను కొనుగోలు చేసింది అయితే పంచాయతీ అధికారులు చిన్న రిపేర్ వచ్చిన చేయించకుండా చెత్తకుప్పల్లో వాహనాలు వదిలేస్తున్నారు. నిర్వహణ లోపంతో చెత్త సేకరణ వాహనాలు నిరుపయోగంగా మారాయి. ఓ వాహనాన్ని విఠలేశ్వర్ ఆలయ సమీపంలో ఉన్న టిటిడి కళ్యాణ మండపం పక్కప నిరుపయోగంగా వదిలేశారు. వాహనం నిరుపయోగంగా వదిలేయడంతో తుప్పు పట్టి పోతోంది.

**నిధుల సాకుతో చేయని పనులు :**

గ్రామాలలో ఏర్పడ్డ సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరగా నిధులు రావడం లేదు సమస్యలు ఎలా పరిష్కరిస్తామని సమాధానం ఇస్తున్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని అధికారులు ఓపక్క చెబుతున్నారు. కానీ ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని మల్టీపర్పస్ వర్కర్స్ లకు జీతాలు ఇస్తోందని ఉన్నత అధికారులు చెబుతున్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం కూడా ప్రభుత్వ నిధులు విడుదల చేసినప్పటికీ గ్రామంలో చాలా నీటి సమస్యలు ఎదురవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్లే గ్రామ అభివృద్ధి కుంటుపడుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కరించాలని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురికి కాలువలు శుభ్రం చేయడానికి నిధులకు ఏంటి సంబంధం అని ప్రశ్నిస్తున్నారు.

**అధికారుల పనితీరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెడ్డ పేరు తెచ్చేలా ఉంటోంది..**

ప్రభుత్వం స్వచ్ఛభారత్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి నిధులు విడుదలు చేస్తోంది. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సైతం గ్రామంలో ఎన్నో పనులు చేపడుతున్నారు. అయినా ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదని అధికారులు చెప్పడం ఆశాస్పదంగా ఉందని నాయకులు మండిపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు జనరల్ ఫండ్ పేరుతో నిధులను విడుదల చేస్తోంది మల్టీపర్పస్ వర్కర్లకు, కరెంట్ బిల్, వెహికల్ ఈఎంఐ తదితర వాటికి నిధులను వాడుతున్నారు. అయితే ఏ చిన్న సమస్య ఏర్పడ్డ అధికారులు ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదని సమాధానం ఇస్తున్నారు. ప్రభుత్వలు నిధులు ఇవ్వకపోవడంతో తమ సొంత డబ్బులతో గ్రామపంచాయతీ కీ సంబంధించిన పలు పనులు చేయిస్తున్నామని అంటున్నారు. ఇప్పటికే వేల రూపాయలు ఖర్చు చేశామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య ఏర్పడ్డ ప్రతిసారి ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదని చెప్పడంతో ప్రభుత్వాలకు చెడ్డ పేరు వస్తోంది. నిధులు విడుదల చేసిన అధికారుల పనితీరు ప్రభుత్వాలకు చెడ్డ పేరు తెచ్చేలా ఉందని స్థానిక నాయకులు అధికారుల పని తీరుపై మండిపడుతున్నారు.

**ఎన్నిసార్లు చెప్పినా పెడచెవిన పెడుతున్న అధికారులు :**

కాలనీలలో తాగునీటి సమస్య ఉందని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పెడచెవిన పెడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. తాగునీరు కోసం ఇబ్బందులు పడుతుంటే అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడుతున్నారు. మురికి కాలువల లో చెత్త చెదారం నిండిపోయి దుర్గందాన్ని వెదజల్లుతున్నాయని మురికి కాలువలు శుభ్రం చేయాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీకి సమస్య విన్నవించడానికి వెళ్తే అక్కడ ఎవరు ఉండడం లేదని ఆరోపిస్తున్నారు. కాలనీలలో అనుకున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

**గ్రామ పంచాయతీని సందర్శించి సమస్య పరిష్కరిస్తాం... ఎంపీఓ మోహన్ సింగ్**


కుబీర్ మేజర్ గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలో నెలకొన్న నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామ సమస్యల పరిష్కారం కోసమే గ్రామ పంచాయతీ అధికారిని నియమించినట్లు తెలిపారు.

## శివునికి వినతి పత్రం అందజేత




**చట్టం, బాసర :** ఒప్పంద అధ్యాపకులు నిరవధిక సమ్మెలో భాగంగా ఆర్జీయూకేటీ ఒప్పంద అధ్యాపకులు శివయ్యకు మొరపెట్టుకున్నారు. బాసర గోదావరి ఒడ్డున స్వయంభూగా వెలసిన శివునికి సీఎం గారి పేరిట అర్చన చేయించి మా రెగ్యులరైజేషన్ వినతిపత్రాన్ని అందించడం జరిగింది. శివుడి మహిమ వలన సీఎం రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి మా రెగ్యులరైజేషన్ విన్నపాన్ని స్వీకరించి రెగ్యులరైజేషన్ చేయాలని కోరారు. శివయ్య ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదన్నట్టుగా సీఎం రేవంత్ రెడ్డికి ఆదేశించమని అధ్యాపకులు వేడుకున్నారు. విశ్వవిద్యాలయ స్థాపన నుండి 17 సంవత్సరాలుగా పనిచేస్తున్న అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని కోరుతూ, విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న విషయం విధితమే. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలకృష్ణ డాక్టర్ రమాదేవి డాక్టర్ రాములు డాక్టర్ విజయకుమార్, ఆప్ సింగర్ విజయ్ కుమార్, సతీష్ కుమార్, ప్రభాకర్ రావు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బయలుదేరిన బాసర మండల కార్యకర్తలు



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రం తోపాటు మండల పరిధిలోని ఓని కిరుగుల్ కే కౌట సాలాపూర్ బిదిరెల్లి తదితర గ్రామాల నుండి కేసీఆర్ బహిరంగ సభకు వరంగల్ లో నిర్వహించగా బాసర మండలం నుండి ముందుగా పార్టీ కార్యాలయం ముందు జెండా ఎగురవేసి కేసిఆర్ చిత్రపటానికి టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసి తమ తమ ప్రత్యేక వాహనాలు కార్యకర్తలు బయలుదేరినారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని విధాలుగా సిద్ధంగా ఉండమని అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసుకున్నామని మండల అధ్యక్షులు కోర్వ శ్యామ్ తెలిపారు. బయలుదేరిన వారిలో కొందరు పాత్రికేమిత్రులు పెద్దకాపు గంగాధర్, శివన్న, సాయన్న, రవి, రాజేశ్వర్ , కిస్సుల రాజు, దయానంద్, విజయ్ ,శివన్న తదితర గ్రామాల నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు వాహనాలు తరలి వెళ్లారు.

## వంద రూపాయల నోటు గురించి తెలుసా మీకు??... తెలుసుకుందాం ఇప్పుడు



నిత్యం మన చేతుల మీదుగా ఎంతో డబ్బు చేతులు మారుతుంది. అందులో నాణెములలో అయితే 1 రూపాయి,2 రూపాయలు,5 ,10 మరియు 20 రూపాయల నాణెములు,నోట్లు అయితే 1 రూపాయి, 5రూపాయలు,10,20,50,100 మరియు 500 రూపాయల నోట్లు మన చేతుల్లో తిరుగు చున్నవి. అంటే ప్రస్తుతం వాడుకలో ఉన్నాయి. గతములో 2000 రూపాయలు,1000 రూపాయ ల నోట్లు వాడుకలో ఉండేవికాని ప్రభుత్వం వాటిని రద్దు చేసింది.ప్రతి నోటుకు, ప్రతి నాణెముకు ఒక ప్రత్యేకత ఉంటుంది. ఇందులో వందరూపాయల నోటు యొక్క ప్రత్యేకత గురించి చూద్దాం. మన వందరూపాయల నోటు పై వెనుక ఉన్న బొమ్మ ను ఎప్పుడైనా గమనించారా.... మరొక్కసారి నోటును పరిశీలిస్తే మనకు దాని ప్రత్యేకత తెలుస్తుంది. క్రొత్త వంద రూపాయల నోటుకు వెనుక వైపు ఉన్న ఈ చిత్రం పేరు "రాణీ కా వావ్". ఇది ఒక నీటి బావి. ఇది గుజరాత్ లోని పఠాన్ జిల్లాలో ఉంది. వంద రూపాయల నోటు మీదకు వచ్చే వరకు ఎవరికీ తెలియని ఈ అద్భుత నిర్మాణ విశేషాల గురించి తెలుసుకొని అందరికీ చెప్పడం వల్ల మన చరిత్ర ఎంత గొప్పదో ప్రస్తుత ప్రజలకు,చిన్నారులకు తెలిసే అవకాశం ఉంటుంది. విశ్వవ్యాప్తంగా చాలా నిర్మాణాలు అలాగే మన దేశంలో ఉన్న చాలా నిర్మాణాలు రాజుల కొరకు, దేవుళ్ల కోసమో లేదా తమ రాణుల కోసమో కట్టించారు. కానీ "రాణీ కా వావ్" ను మాత్రం సోలంకి వంశానికి చెందిన రాణి ఉదయమతి తన భర్త భీమ 1 గుర్తుగా 10501100 మధ్య సరస్వతి నది ఒడ్డున నిర్మించింది. మొత్తం 7 అంతస్థుల్లో నిర్మించిన ఈ బావి పొడవు దాదాపు 213 అడుగులు. వెడల్పు 66 అడుగులు, లోతు 92 అడుగులు. భారతదేశంలో మిగిలిన నిర్మాణాలన్ని నేల మీద నుండి పైకిఅంతస్థులుగా నిర్మిస్తే దీన్ని మాత్రం భూమి లోపలికి 7 అంతస్థులుగా నిర్మించడం విశేషం. భూమి లోపలికి తవ్వుతూ నిర్మాణాలు చేయడం ఎంతో కష్ట మైనప్పటికి ఈ నిర్మాణం భారతీయుల ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఓ అద్భుత ఉదాహరణగా ప్రపంచస్థాయి గుర్తింపు పొందింది. ఈ నిర్మాణంలో మరో అద్భుత విషయం ఏమంటే కథలు చెక్కిన 215 స్థంభాలు, దాదాపు 800 శిల్పాలు వాటిపై నిర్మింప చేసి ఉన్నాయి. గోడల మీద దశావతారం కథలు, ఇతర పురాణాలు, స్త్రీల గురించి ఎన్నో బొమ్మలుచెక్కబడ్డాయి. ఈ బావిలో మరో అద్భుత విషయం దాగి ఉంది.బావి లోపలికి దిగిన కొద్ది ఉష్ణోగ్రత తగ్గి చల్లగా ఉంటుంది. 7 అంతస్తులు దిగిన తరువాత బావి ఉంటుంది. అప్పట్లో బావి చుట్టూ ఔషధ మొక్కలు కూడా పెంచారని అందుకే ఈ బావిలో స్నానం చేస్తే రోగాలు తగ్గేవని చరిత్ర వల్ల తెలుస్తుంది. ఈ బావికి దగ్గర రహస్యమార్గాలున్నట్లు కనుగొన్నారు. బావి దగ్గరే ఓ బలమైన తలుపు మూయబడి ఉంటుంది. అప్పట్లో శత్రువులు దాడి చేసినపుడు ఆ తలుపు తెరిచి లోపల 30 కిలోమీటర్ల పొడవు ఉన్న సొరంగ మార్గంలో సిద్దాపూర్ అనే పట్టణానికి చేరే ఏర్పాటు చేశారని ఈ మార్గాన్ని అత్యవసర మార్గం గా ఉపయోగించడానికి నిర్మించారని తెలుస్తుంది.కానీ ఒకసారి సరస్వతి నదికి వచ్చిన వరదల్లో ఈ బావి పూర్తిగా ఇసుకలో కూరుకుపోయి కొన్ని సంవత్సరాల వరకు వెలుగు చూడలేదు. 1980లో ఆర్కిలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా జరిపిన తవ్వకాల్లో ఇది బయటపడి మన దేశ గత వైభవాన్ని చాటి చెప్పింది. 2014లో UNESCO దీన్ని ప్రపంచ వారసత్వ సంపద జాబితాలోకి చేర్చి దీని కీర్తి విశ్వవ్యాప్తం చేసింది. అయినప్పటికీ 2018 జులైలో రిజర్వ్ బ్యాంకు 100 రూపాయల నోటు మీద ముద్రించే వరకు చాలా మంది భారతీయులకు ఈ అద్భుత నిర్మాణం గురించి తెలియక పోవడం బాధాకరం. ప్రతి నోటు పై ఉన్న చారిత్రక అంశాన్ని తెలియ చేయడం వల్ల మన వారసత్వ సంపద గురించి తెలుసుకున్న వారము అవుతాము.అలాగే మన వారసత్వ సంపదను ప్రపంచానికి తెలిపిన వారము అవుతాము.

**గడప రఘుపతిరావు రాష్ట్ర ఉత్తమఉపాధ్యాయ అవార్డు గ్రహీత.**
**9963499282 RAGHUPATIRAOG@GMAIL.COM**

# భారత్-పాక్ మధ్య యుద్ధ వాతావరణం

**చట్టం హైదరాబాద్ :** పహల్గామ్ ఉగ్రవాద సంఘటన తర్వాత, భారతదేశంపాకిస్తాన్ మధ్య సంబంధాలు గణనీయంగా క్షీణించాయి. రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. సింధు జల ఒప్పందాన్ని భారతదేశం నిలిపివేస్తే, భారత విమానాలకు గగనతలం ఇవ్వకూడదని పాకిస్తాన్ నిర్ణయించింది. రెండు దేశాలు సరిహద్దులో తమ బలగాలను పెద్ద ఎత్తున మోహరించాయి. సరిహద్దు అవతల నుండి వస్తున్న స్వరాలు.. పాకిస్తాన్‌కు చైనా పూర్తి మద్దతు ఉన్నట్లు కనిపిస్తోంది. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తటస్థ కార్డు ఆడుతూ, భారత్‌పాక్ రెండూ అమెరికాకు దగ్గరగా ఉన్నాయని అంటున్నారు. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే, రెండు దేశాల మధ్య యుద్ధం జరిగితే, అమెరికాచైనా వైఖరి ఏమిటి? అమెరికా సుంకాల భయం మొత్తం ప్రపంచాన్ని, ముఖ్యంగా చైనాను వెంటాడుతున్న తరుణంలో ఈ ప్రశ్న మరింత చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, చైనా - అమెరికా రెండింటికీ భారత మార్కెట్ అవసరం. రెండు దేశాలతో భారతదేశం ద్వైపాక్షిక వాణిజ్యం 100 బిలియన్ డాలర్లకు పైగా ఉంది. భారతదేశం చైనాతో వాణిజ్య లోటులో ఉంది. అమెరికాతో వాణిజ్య మిగులు ఉంది. అటువంటి పరిస్థితిలో, రెండు దేశాలకు భారతదేశం అవసరం. అటువంటి పరిస్థితిలో, ఇండోపాక్ యుద్ధ సమయంలో, చైనా - అమెరికా, భారతదేశంతో తమ సంబంధాలను చెడగొట్టుకునే తప్పు చేయవంటున్నారు నిపుణులు. అది కూడా రెండు దేశాలు భారతదేశంలో తమ వ్యాపారాన్ని విస్తరించాలనుకున్నప్పుడు. భారతదేశం, అమెరికా, చైనా మధ్య ఎలాంటి వాణిజ్యం కొనసాగుతుందో తెలుసుకుందాం.

**డ్రాగన్ రిస్క్ తీసుకుంటుందా..?**

భారతదేశం - పాకిస్తాన్ మధ్య వివాదంలో డ్రాగన్ ఎప్పటికీ బహిరంగంగా బయటపడదు. అలాగే, భారతదేశానికి హాని కలిగించే విధంగా పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వదు. దీనికి ఒక ప్రధాన కారణం ఉంది. అది భారత్ - చైనా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 100 బిలియన్ డాలర్లకు పైగా ఉండటం. మనం గణాంకాలను పరిశీలిస్తే, 2025 ఆర్థిక సంవత్సరంలో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం US$ 127.7



బిలియన్లుగా ఉంది. అయితే 2024 ఆర్థిక సంవత్సరంలో, ఈ వాణిజ్యం US$ 118.4 బిలియన్లుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో, భారతదేశం నుండి చైనాకు ఎగుమతులు 14.5 శాతం తగ్గి 14.25 బిలియన్ US$లకు చేరుకున్నాయి. అయితే 202324లో ఇది 16.66 బిలియన్ US డాలర్లుగా ఉంది. అయితే, దిగుమతులు 202324లో 101.73 బిలియన్ డాలర్ల నుండి 202425లో 11.52 శాతం పెరిగి 113.45 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని అంచనా. 202324లో 85.07 బిలియన్ డాలర్లుగా ఉన్న చైనాతో వాణిజ్య లోటు గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 17 శాతం పెరిగి, 99.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రస్తుతం, చైనా భారతదేశానికి రెండవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి.

**భారత్‌లో వాణిజ్యం విస్తరించాలనుకుంటున్న చైనా**

మరోవైపు, గల్వాన్ ఎన్‌కౌంటర్ తర్వాత రెండు దేశాల మధ్య వాణిజ్యం పెరిగినప్పటికీ, చైనా పెట్టుబడులలో భారీ తగ్గుదల కనిపించింది. అది దాదాపుగా అతితక్కువగా మారిందని చెప్పవచ్చు. అమెరికా సుంకాలు అమలు చేసినప్పటి నుండి, చైనా పరిస్థితి గణనీయంగా దిగజారింది. అమెరికా చైనాపై భారీ సుంకాలను విధించింది. అటువంటి పరిస్థితిలో, చైనా కళ్ళు మరోసారి భారత మార్కెట్‌పై పడ్డాయి. భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి భారతదేశం విధించే ప్రతి షరతును అంగీకరించడానికి చైనా ఇప్పుడు సిద్ధంగా ఉంది. భారతదేశంలో చైనా కంపెనీలు చేసే ఏదైనా జాయింట్ వెంచర్‌లో, ఆ చైనా సంస్థకు మైనారిటీ వాటా ఉంటుందని భారతదేశం స్పష్టంగా చెబుతోంది. దీనిని చైనా కంపెనీలు అంగీకరించాయి. భారతదేశం కూడా అనేక ఇతర షరతులు విధించింది. అటువంటి పరిస్థితిలో, భారతదేశం - పాకిస్తాన్ మధ్య జరుగుతున్న దౌత్య యుద్ధంలో చైనా జోక్యం చేసుకోకపోవచ్చంటున్నారు నిపుణులు.

**భారతదేశం – అమెరికా మధ్య వాణిజ్యం**

మరోవైపు, భారతదేశం - అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్యం చిన్నదేం కాదు. 2025 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం - అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం $131.84 బిలియన్లు. దీని అర్థం అమెరికా భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. అమెరికా భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉండటం ఇది వరుసగా నాలుగో సంవత్సరం. గత ఆర్థిక సంవత్సరంలో, అమెరికాకు భారతదేశం ఎగుమతులు 11.6 శాతం పెరిగి 86.51 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అయితే 202324లో ఇది 77.52 బిలియన్ డాలర్లుగా ఉంది. 202324లో 42.2 బిలియన్ డాలర్లుగా ఉన్న దిగుమతులు 202425లో 7.44 శాతం పెరిగి 45.33 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని అంచనా. గత ఆర్థిక సంవత్సరంలో అమెరికాతో వాణిజ్య మిగులు 35.32 బిలియన్ డాలర్ల నుంచి 202324 నాటికి 41.18 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా. అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల తర్వాత, రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. సుంకాల తర్వాత అమెరికాతో ఒప్పందం కుదుర్చుకున్న ప్రపంచంలోనే మొదటి దేశం భారతదేశం కావచ్చు. రెండు దేశాలు తమ వాణిజ్యాన్ని $500 బిలియన్లకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాయి. అటువంటి పరిస్థితిలో, అమెరికా భారతదేశానికి వ్యతిరేకంగా వెళ్లి పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చే మూర్ఖత్వానికి పాల్పడదంటున్నా ఆర్థిక నిపుణులు.

**చైనా, అమెరికాలతో పాకిస్తాన్ వాణిజ్యం**

పాకిస్తాన్ - చైనా మధ్య వాణిజ్యం గురించి మాట్లాడుకుంటే, భారతదేశంతో పోలిస్తే ఇది చాలా తక్కువ. 2024లో, చైనా, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం US$23.1 బిలియన్లు, పాకిస్తాన్‌కు చైనా ఎగుమతులు US$20.2 బిలియన్లు, పాకిస్తాన్ నుండి దిగుమతులు US$2.8 బిలియన్లు. పాకిస్తాన్‌కు చైనా ఎగుమతులు ముఖ్యంగా బలంగా ఉన్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే 17 శాతం పెరుగుతున్నాయి. ఈ వాణిజ్య వృద్ధిని సులభతరం చేయడంలో చైనాపాకిస్తాన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (CPFTA), చైనాపాకిస్తాన్ ఆర్థిక కారిడార్ (CPEC) కీలక పాత్ర పోషించాయి. మరోవైపు, 2024లో, పాకిస్తాన్ అమెరికాతో మొత్తం ద్వైపాక్షిక వాణిజ్యం $7.3 బిలియన్లు, దీనిలో అమెరికా పాకిస్తాన్ నుండి $5.1 బిలియన్ల విలువైన వస్తువులను దిగుమతి చేసుకుంది. $2.1 బిలియన్ల విలువైన వస్తువులను ఎగుమతి చేసింది. 2024లో అమెరికాకు పాకిస్తాన్‌తో 3 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అత్యధిక వాణిజ్యం కలిగిన భారత్‌ను కాదని చైనా, అమెరికా దేశాలు పాకిస్థాన్ వైపు వెళ్తాయనుకోవడం పొరపాటు అవుతుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

## పెద్ద ఎత్తున వాహనాల ర్యాలీ



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ నియోజక వర్గం నలుమూలల నుంచి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు తమ తమ గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించి ఆర్మూర్ పట్టణానికి చేరుకున్నారు. ఆదివారం రోజు ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గులాబీ దండోరా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి, పార్టీ జండాను ఎగురవేసి 400 పైగా వాహనాలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న వారంతా ప్రజల పంతం కాంగ్రెస్, బీజేపీల అంతం అంటూ నినాదాలతో హోరెత్తించి వరంగల్ రజతోత్సవ సభకు తరలివెళ్లారు. తెలంగాణ జాతీయ పితామహుడు కెసిఆర్ సభను విజయ వంతం చేసి ప్రజలకు ఆయన సందేశం వినిపిస్తామని నాయకులు అన్నారు. రాబోయే ఎ ఎలెక్షన్ లైన బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పూజా నరేందర్, లింబాద్రి గౌడ్, గంగామోహన్ చక్రు, నర్మే నవీన్, నిరడి రాజా, పృథ్వీ, మాజీ కౌన్సిలర్లు, ఆలూరు, మాక్లూర్, నందిపేట్, డొంకేశ్వర్, మండలాల అధ్యక్షులు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ మన్ కి బాత్ ని వీక్షించిన బిజెపి నాయకులు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు లోక భూపతిరెడ్డి సగృహంలో ఆదివారం రోజు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, దూరదర్శన్ ద్వారా మన్ కి బాత్ కార్యక్రమాన్ని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులతో కలిసి వీక్షించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో అపత్కాలంలో దేశం చేసిన సహాయం. కరోనా మహమ్మారిని తరిమి వేయడానికి కనుగొన్న మందులను దేశ విదేశాలలో పంపిణీ చేసిన దృశ్యాలను చిత్రీకరించి ప్రజలకు దూరదర్శన్ ద్వారా సందేశాలను పంపించారు. రాబోయే రోజుల్లో యువత ప్రధాని నరేంద్ర మోడీ ఆపత్కాలంలో చేస్తున్న సహకారాలు ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, పుప్పాల శివరాజ్, పాలేపు రాజు, పోశెట్టి, వేణు, ఉదయ్, సూరత్, శ్రీకాంత్, తిరుపతి నాయక్, ప్రశాంత్, ప్రసన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆర్మూర్



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో ఆదివారం రోజు ఆర్మూర్ మహాత్మా గాంధీ స్వచ్ఛంద సేవా అధ్యక్షులు సుంకె.శ్రీనివాస్, ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆర్మూర్ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో మొలిచినా పిచ్చి మొక్కలను, చెత్త చెదరాన్ని ఏరా వేసి మురికి కాలువలు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ ను చల్లారు. వారు మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఒక గంట అనే కార్యక్రమం తో 36 వార్డులలో సేవా కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. విద్య, వైద్యం పట్ల పేదలకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, గంగారాం, మధుసూదన్, హుస్సేన్, విశాంత్, రాజకుమార్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల సమావేశం



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం లోని మాక్లూరు మండల కేంద్రంలో ఆదివారం రోజు మండల బిజెపి అధ్యక్షురాలు గంగోని మమత రాజు, అధ్యక్షతన మాక్లూరు మండల బిజెపి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కలిగొట గంగాధర్, పాల్గొని దిశ నిర్దేశం చేశారు. సమావేశంలో మొదటగా కాశ్మీర్ లోని పహల్గంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం బిజెపి మండల నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ, బిజెపి సంస్థగత ఎన్నికల్లో భాగంగా మండలం లోని అన్ని బూత్ కమిటీ లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇట్టి బూత్ కమిటీ లు పూర్తి చెయ్యడానికి కష్టపడ్డ ప్రతి ఒక్క నాయకునికి, కార్యకర్తలకు బీజేపీ జిల్లా శాఖ తరపున ధన్యవాదములు తెలిపారు. అందరి సమన్వయముతో బిజెపి మండల కమిటీ త్వరలో పూర్తి అవుతుంది అన్నారు. అందరూ కలసి కట్టుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. బిజెపి విధానాలను, పీఎం మోడీజీ, లోకసభ సభ్యులు అరవింద్, ఎమ్మెల్యే రాకేశన్న, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఇట్టి సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి గంగోనె సంతోష్, సీనియర్ నాయకులు సురేష్ నాయక్, రాజు, గంగారెడ్డి, మాక్లూరు మండల బీజేపీ సీనియర్ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంతో రైతు కళ్ళలో ఆనందం

- రైతులు దళారులకు వడ్లు అమ్మి మోసపోవద్దు
- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి రైతులు గిట్టుబాటు ధర పొందాలి
- చింతలపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం / పరకాల :** సంగెం మండలం చింతలపల్లి గ్రామంలో ఝాన్సీ లక్ష్మీబాయి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, సన్న వడ్లకు రూ 500 బోనస్ ఇవ్వడంతో రైతుల కళ్ళలో ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. అలాగే చింతలపల్లి గ్రామానికి చెందిన రైతు ధరావత్ శ్రీనివాస్ కి 284 క్వింటాల సన్న వడ్లకు 1లక్ష 42 వేల రూపాయల బోనస్, బోడ నరసింహ 150 క్వింటాల సన్న వడ్లకు రూ 75వేల బోనస్ లభించడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు గా సోదా రామకృష్ణ



**చట్టం /పరకాల :** మహారాష్ట్ర లోని నాగపూర్ లో జరిగిన ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ జాతీయస్థాయి ఎన్నికలు జరగగా ఈ ఎన్నికల్లో ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులుగా సోదా రామకృష్ణ వాల్మీకి ఎన్నికైనారు. ఆల్ ఇండియా ఉపాధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు చరణ్ సింగ్ ఠాగూర్ కి, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ పర్ చా , తదితరులు పాల్గొన్నారు.

## బీ.ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో కార్పొరేటర్



**చట్టం పరకాల :** గ్రేటర్ వరంగల్ 16 వ డివిజన్ పరిధి ధర్మారంలో బీ.ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో 16 వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు గాదె బాబు, నాసం మల్లేశం లు జెండా ఆవిష్కరణ చేశారు. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ని కలిసిన ఆలయ ఛైర్మన్



**చట్టం/ పరకాల :** పరకాల పట్టణం లోని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానమును సర్వతోముఖాభివృద్ధిగా అభివృద్ధి చేయాలని ప్రముఖ శైవాగమ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ, ఆలయ ఛైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డిని వారి ఇంట్లో కలిసి కోరారు. ఎమ్మెల్యే వెంటనే ఆలయ ప్రాకార మంటపము,ముఖ మంటపము, ప్రాసాద మహారాజగోపురములు,శిలా శిఖరములు ప్రభుత్వము తరుపున నిర్మించుటకు డిప్యూటీ ఇంజనీరు తో ఫోన్లో మాట్లాడి వెంటనే పరిశీలించి వారం రోజుల్లో నమూనాలను,అంచనా వ్యయములు తెలుపాలని ఆదేశించారు. ఎమ్మెల్యే దంపతులకు స్వామివారి శేష వస్త్రములను ,ప్రసాదము, ఆశీర్వచనములను పండితులు అందజేశారు.

## లావణ్య దుర్గారెడ్డి ఆధ్వర్యంలో సభకు తరలిన బిఆరెస్ శ్రేణులు

**చట్టం, తూప్రాన్:** తూప్రాన్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బూర్గుల లావణ్య దుర్గారెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ లకుని ఎల్కతుర్తి లో బిఆరెస్ పార్టీ నిర్వహించిన రజతోత్సవ సభకు పోతరాజ్ పల్లి, రావెల్లి గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ముందుగా పోతరాజ్ పల్లి బస్ స్టాప్ వద్ద బిఆరెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం దుర్గారెడ్డి మరియు స్థానిక నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ రజతోత్సవ సభకు వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని అన్నారు. మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని అన్నారు. కార్యక్రమంలో దుర్గారెడ్డి, శంబయ్య మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**చట్టం/ పరకాల :** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని,రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం సంగెం మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొన్న మూడు రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ అవుతుందని, ధాన్యం నగదు తో పాటే బోనస్ 500 రూ అదనంగా ఇస్తున్నామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని,రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని, దానితో సన్న రకం వరిసాగు భారీగా పెరిగింది అన్నారు. గత ఏడాది రబీ తో (20232024)పోలిస్తే ప్రస్తుత (202425) రబి



సీజన్ సన్నాల సాగు విస్తీర్ణం 68 శాతం పెరిగిందని, మొత్తం 50.61 లక్షల టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. మండల కేంద్రంలో వరిసాగు విస్తీర్ణం 6300 ఎకరాలు అని, సన్న రకాల సాగు విస్తీర్ణం 5670 ఎకరాలు అని, దొడ్డు రకాల సాగు విస్తీర్ణం 630 ఎకరాలు అని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికపరంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ అధిక దిగుబడినిచ్చే పంటలను సాగు చేయాలని అన్నారు.

## భారత్ లో పెరుగుతున్న వివాహేతర సంబంధాలకు ఇవిగో కారణాలు!



**చట్టం డెస్క్ :** ఇటీవల కాలంలో వివాహేతర సంబంధాలు విపరీతంగా పెరుగుతున్నాయని అంటున్నారు. ఈ విషయంలో వయసుతో సంబంధం లేకుండా.. పెళ్లై ఏడాది కూడా కాకుండానే కొంతమంది ఈ దిశగా అడుగులు వేస్తుంటే.. పాతిక ముప్పై ఏళ్లు కాపురం చేసినవారు పక్క చూపులు చూస్తున్నారని అంటున్నారు. దీనికి ఒక్కటి కాదు.. ఎన్నో కారణాలున్నాయని చెబుతున్నారు. అవును... వివాహ బంధం అంటేనే నమ్మకంతో కూడుకున్న రెండు జీవితాల ఉమ్మడి ప్రయాణం! ఎక్కడెక్కడో పుట్టి పెరిగిన ఇద్దరు వ్యక్తులు వివాహ బంధంతో ఒక్కటై.. బ్రతికి ఉన్నంత కాలం నమ్మకంగా, ఒకరికి ఒకరు తోడుగా కలిసి ఉండాలనుకుని చేసుకునే ప్రమాణం, చేసే ప్రయాణం! అయితే.. ఈ ప్రమాణం మధ్యలోనే బ్రేక్ చేసేవారు, ఆ ప్రయాణం మధ్యలోనే ముగించేసేవారు కొందరైతే.. కలిసి ప్రయాణిస్తూనే పక్క దారులు తొక్కేవారు మరి కొంతమంది! ఈ క్రమంలో.. రోజు రోజుకీ పెరుగుతున్న ఈ వివాహేతర సంబంధాలకు పలు రకాల కారణాలు ఉన్నాయని అంటున్నారు పరిశీలకులు. పైగా గ్రామాలతో పోలిస్తే పట్టణాల్లో ఈ తరహా సంస్కృతి జడలు విచ్చుతుందని చెబుతున్నారు. అందుకు పలు రకాల కారణాలను తెరపైకి తెస్తున్నారు. అందులో.. ఆర్థిక పరమైన, శారీరక పరమైన, మానసిక పరమైన కారణాలతో పాటు కొత్తొకవింత అనే కారణమూ ఉండటం గమనార్హం. * సాధారణంగా వివాహేతర సంబంధాలు పెరగడంలో ఆర్థిక సమస్యలు ప్రధాన భూమిక పోషిస్తుంటాయని చెబుతుంటారు. దాంపత్య జీవితంలో ఆర్థిక సమస్యలు తీవ్ర ఒత్తిడి కలిగించే వేళ.. దంపతుల మధ్య అటు మానసికంగానూ, ఇటు శారీరకంగానూ ఇబ్బందులు ఎదురవుతుంటాయి. ఈ సమయంలో ఆ సమస్య నుంచి బయటపడటం కోసం చాలా మంది ఈ తరహా సంబంధాలు పెట్టుకోవడం ప్రారంభిస్తారని చెబుతున్నారు. ఇలా ఆర్థిక సమస్యల కారణంగా వివాహేతర సంబంధాలు పెట్టుకునేవారు కొందరైతే... జీవిత భాగస్వామితో అటు శారీరక, ఇటు మానసిక అవసరాలు తీరకపోవడం.. అందులో సంతృప్తి పొందకపోవడంతో ఇతర వ్యక్తులను ఆశ్రయిస్తారని.. ఈ తరహా వివాహేతర సంబంధాలు ఇటీవలకాలంలో ఎక్కువవుతున్నాయని అంటున్నారు. ఎమోషనల్ కనెక్టివిటీ లేని బంధాలతోనే ఈ సమస్య అని చెబుతున్నారు. * ఇదే క్రమంలో... ఒకరిపై ఒకరికి ఇష్టం కంటే ఎక్కువగా నమ్మకం, ఒకరిపై ఒకరికి గౌరవమే పునాధులుగా ఏర్పడే వివాహ బంధాల్లో కాల క్రమేనా.. ఆ నమ్మకం అనేది సన్నగిల్లడం వల్ల భాగస్వామిపై అనుమానం పెరుగుతుందని.. దీంతో.. టిట్ ఫర్ టేట్ అన్నట్లుగా వారి వారి భాగస్వాములూ మరో ఆప్షన్ ఎంచుకుంటున్నారని.. ఇవన్నీ ఇలా వివాహేతర సంబంధాలకు దారి తీస్తున్నాయని అంటున్నారు. వీటికి తోడు నేటి సమాజంలో సోషల్ మీడియా, డేటింగ్ యాప్స్ వంటివి విపరీతంగా విస్తరించడం కూడా కొత్త పరిచయాలకు కారణాలవుతున్నాయని.. ఫలితంగా ఆన్ లైన్ పరిచయాలు, చాటింగ్ లు, ఆ తర్వాత డేటింగులు, ఆనాక మీటింగ్ లు వెరసి.. వివాహేతర సంబంధాలకు ఇప్పుడు మరో కీలక కారణంగా మారాయని చెబుతున్నారు. * ఇదే క్రమంలో వివాహేతర సంబంధాలు పెరగడానికి మరో అసాధారణ కారణం... కొత్తొక వింత, పాతొక రోత అనే తరహా ఆలోచనా విధానం కూడా అనే కామెంట్లు వినిపిస్తున్నాయి. పండగ పూటా పాత మొగుడేనా అనే ముతక సామెతలను గుర్తు చేస్తూ.. చాలా మంది కొత్తదనం కోసం తపిస్తూ ఈ రకమైన బంధాలవైపు అడూగులు వేస్తున్నారని చెబుతున్నారు. ఇందులో అటు మానసిక, ఇటు శారీరక అవసరాలూ ఉన్నాయని చెబుతున్నారు.

## ఆ జీన్స్... ఈ జీన్స్... ఆధ్యాత్మిక గురువు ఆసక్తికర వ్యాఖ్యలు!



**చట్టం రంగారెడ్డి :** ఎవరైనా వ్యక్తి ఆధ్యాత్మికత వైపు దృష్టిసారించాలంటే.. అందుకోసం ధరించే దుస్తుల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. జీన్స్ లాంటి దుస్తులు ధరించవచ్చా.. లేక, సంప్రదాయ దుస్తులు మాత్రమే వేసుకోవాలా? అనే విషయాలపై తాజాగా పరమార్థ నికేతన్ ఆశ్రమ గురువు, ఆధ్యాత్మికవేత్త అయిన చిదానంద సరస్వతి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అవును... తాజాగా ఢిల్లీలో ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న చిదానంద సరస్వతి ఓ ఆసక్తికర విషయం వెల్లడించారు. ఇందులో భాగంగా... ఇటీవల కుంభమేళా సమయంలో జరిగిన ఓ సంఘటనను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తన వద్దకు వచ్చిన ఓ యువకుడి సందేహం, అందుకు తానిచ్చిన సమాధానాన్ని వెల్లడించారు. ఇందులో భాగంగా... తన వద్దకు వచ్చిన ఓ యువకుడు.. తాను ఆధ్యాత్మికత వైపు దృష్టిసారించాలంటే ప్రస్తుతం తాను వేసుకుంటున్న జీన్స్ ను వదిలేసి, సంప్రదాయ దుస్తులు మాత్రమే ధరించాల్సి ఉంటుందా? అని ప్రశ్నించాడని తెలిపారు. అయితే... ఏ దుస్తులు ధరిస్తున్నారని కాదు.. ఎలాంటి విలువలు పాటిస్తున్నారనేది ముఖ్యమనేది అన్నారు. ఇదే సమయంలో... కుంభమేళాకు చాలా మంది జీన్స్ ధరించి వచ్చారని.. అయితే, దాంతో ఎలాంటి ఇబ్బంది లేదని వివరించిన చిదానంద సరస్వతి.. వచ్చినవారు వారి జీన్స్ (మూలాలను), సంస్కృతీ సంప్రదాయాలను మరిచిపోతేనే ఆందోళన చెందాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ఇక ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిరంజని అఖాడా అధిపతి స్వామి కైలాసానంద గిరి మాట్లాడుతూ... కుంభమేళాకు రావాలని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కూడా అనుకున్నారని తెలిపారు. కుంభమేళాలో ఏర్పాటుచేసిన తమ శిబిరంలో బస చేయడానికి ఎలాన్ మస్క్ ఆసక్తి చూపించారని పేర్కొన్నారు! అదేవిధంగా... ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఇంత విజయవంతంగా నిర్వహించినందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని స్వామి కైలాసానంద గిరి ప్రశంసించారు. అది సీఎంగా యోగి ఆదిత్యనాథ్ ఉండటం వల్లే సాధ్యమైందని అన్నారు.

## స్నేహ సొసైటీ కి లక్ష ఆర్థిక సహాయం




**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ యొక్క 33 వ వార్షిక సాధారణ సభ సమావేశము ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్నేహ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ మహిపాల్ పాల్గొని ప్రసంగించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ స్నేహ సొసైటీ నిజామాబాద్, చుట్టుపక్కల జిల్లాల్లో 33 సంవత్సరాలుగా సేవలు అందిస్తూ వికలాంగులకు తల్లి పాత్రను పోషిస్తుందని ఆయన తెలిపారు. అంద విద్యార్థులు వివిధ రంగాలలో ప్రావీణ్యాన్ని చూపిస్తున్నారని ముఖ్యంగా కంప్యూటర్ శిక్షణ ఆటల పోటీలు, సైన్స్ ఫెయిర్ లాంటి అంశాల్లో మంచి ప్రతిభ చూపిస్తున్నారని ఆయన తెలిపారు. స్నేహ సొసైటీ దివ్యాంగుల సాధికారతకు గత 30 సంవత్సరాలుగా కృషి చేస్తుందని ఆ సందర్భంగా జులై మాసంలో పెర్ల్ సెలబ్రేషన్స్ నిర్వహిస్తామని దీనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన డాక్టర్ సబితా రాణి ఉపాధ్యక్షురాలు స్నేహ సొసైటీ మాట్లాడుతూ ఒక సంస్థను స్థాపించి సేవలు అందించాలంటే సామాజిక దృక్పథం చాలా అవసరమని మరి ఈ దృక్పథంతో పనిచేస్తున్న స్నేహ సొసైటీ నిర్వాహకులను ఆమె సందర్భంగా అభినందించారు. స్నేహ సొసైటీ కి తనవంతుగా లక్ష రూపాయలు విరాళాన్ని అందిస్తామని ఆ డబ్బుతో దివ్యాంగులకు వీల్ చైర్స్, వినికిడి యంత్రాలను అందించాలని ఆమె స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్యను కోరారు. అంతకుముందు కార్యక్రమం ప్రారంభంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య స్నేహ సొసైటీ వార్షిక నివేదికను సాధారణ సభకు సమర్పించారు. ఈ నివేదికలో 2024 25 సంవత్సరంలో స్నేహ సొసైటీ చేపట్టిన కార్యక్రమాలను మరియు ఆ కార్యక్రమ నిర్వాహనకు కావలసిన సిబ్బంది, సంస్థకు వచ్చిన నిధులు, పెట్టిన ఖర్చులు సాధించిన విజయాలను సభకు వివరించారు. అనంతరం స్నేహ సొసైటీ అందుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి అందుల పాఠశాలలో అందిస్తున్న సేవలను గురించి వివరించారు. రాజేశ్వరి మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ మానసిక వికలాంగుల పాఠశాలలో అందిస్తున్న సేవలను కార్యక్రమాలను వివరించారు భాను ప్రియ సఖి సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ సఖి కేంద్రం నిర్వహిస్తున్న సేవలు గురించి సభకు తెలియజేశారు బాలరాజు ప్రోగ్రామ్ మేనేజర్ స్నేహ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్ అందిస్తున్న సేవల గురించి సభకు తెలియజేశారు. అనంతరం స్నేహ సొసైటీ కార్యవర్గ సభ్యులు వీరేశం శ్యాంసుందర్ లడ్డ, సుధాకర్ లు తమ సందేశాలను అందించారు. జూలై మాసంలో నిర్వహించబోయే పెర్ల్ సెలబ్రేషన్స్ కొరకు సావనీర్ కమిటీ ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నింగ్ బాడీ సభ్యులైన డాక్టర్ మహిపాల్ అధ్యక్షుడు డాక్టర్ సవిత రాణి ఉపాధ్యక్షురాలు ఎస్ సిద్దయ్య కార్యదర్శి దయానంద్, సహాయ కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు వీరేశం, శ్యాంసుందర్ లడ్డ, సుధాకర్ లను ఘనంగా సన్మానించారు. వీరి తో పాటు స్నేహ సొసైటీ జ్యోతి, రాజేశ్వరి, సేవలందిస్తున్న ఎన్ విమల మానసిక వికలాంగుల పాఠశాల ఉపాధ్యాయురాలు పరమేశ్వరి అందుల పాఠశాల ఉపాధ్యాయురాలు లను సన్మానించారు. అలాగే సావనీర్ కమిటీ సభ్యులు బాబా గౌడ్ జీవన్రావు బ్రహ్మానంద రెడ్డి, శ్రీధర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ నిర్వాహకులు, వివిధ కార్యక్రమాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఏఎస్ గా ఆటో డ్రైవర్ కూతురు



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** మహారాష్ట్ర యావత్మాల్ జిల్లాకు చెందిన అదిబా ఆనం ఆ రాష్ట్రం నుంచి IAS అయిన తొలి ముస్లిం అమ్మాయిగా నిలిచారు. ఆటో డ్రైవర్ కూతురైన ఆమె ఇటీవల వెలువడిన ఫలితాల్లో 142వ ర్యాంక్ సాధించారు. టెన్త్ 98%, ఇంటర్లో 97% మార్కులు సాధించి ఆ తర్వాత గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అనంతరం సివిల్స్ కు ప్రిపేర్ య్యారు. మూడో ప్రయత్నంలో విజయం సాధించారు. 12వ తరగతి నుంచే తనకు IAS కావాలనే లక్ష్యం ఉండేదని ఆమె తెలిపారు.

## విద్యాసంస్థల ఫ్లెక్సీ బోర్డులను తొలగించాలి...

- నిబంధనలు ఉల్లంఘన..
- గుర్తింపు లేని కోచింగ్ సెంటర్లు..
- అధికారులు చర్యలు తీసుకోవాలి




**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** రాష్ట్ర విద్యాశాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా కామారెడ్డి పట్టణంలో కొన్ని విద్య సంస్థలు విద్యార్థులను మా విద్యాసంస్థల్లో చర్పించాలి అంటూ ఇంటింటి ప్రచారం చేస్తూ విద్యను వ్యాపారం లాగా చేసే విధంగా విద్యా సంస్థలు అడుగులు వేస్తున్నాయని అఖిల భారత విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి జబ్బర్ డిమాండ్ చేశారు. దీనివల్ల రేపు పర్మిషన్ రాకపోతే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ఇప్పటికీ గుర్తు లేకుండా అనేక విద్యాసంస్థలు వారు ఏదేచ్ఛగా మా విద్యాసంస్థల్లో చేర్పించండి అంటూ డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేస్తున్నారని ఈ సరైన పద్ధతి కాదని అన్నారు. విద్యార్థులు తమకు ఇష్టం వచ్చిన స్కూల్లో గాని కాలేజీలో గాని చేరే అవకాశం ఉందన్నారు విద్యాసంస్థలు ఇలా చేయడం సరి కాదని ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ఏవైతే గుర్తింపు లేని అలాగే ఇప్పుడు కొత్తగా ఓపెనింగ్ చేస్తున్న స్కూళ్లపై దృష్టి పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కామారెడ్డి పట్టణంలోని పలు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీ బోర్డులు వేసుకుంటూ వ్యాపారం చేస్తున్నారు.మున్సిపల్ అధికారులు ఫ్లెక్సీ బోర్డులను కూడా తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు

# క్షీణించిన భారత్ పాక్ వాణిజ్య సంబంధాలు

- పాకిస్తాన్‌లో మొదలైన భారత్ ఆంక్షల ప్రభావం..
- మందులు లేక రోగుల అవస్థలు!



**చట్టం ఢిల్లీ :** పహల్గాం ఉగ్రదాడి భారత్-పాకిస్థాన్ సంబంధాలను మరింత దిగజార్చింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను తీవ్రతరం చేసింది. ఈ దాడి తర్వాత వాణిజ్య బంధాలు క్షీణించడంతోపాటు, సింధూ నదీ జలాల ఒప్పందం రద్దు కావడం పాకిస్థాన్‌ను కలవరపెట్టింది. దీనికి ప్రతిస్పందనగా, పాకిస్థాన్ భారత్‌తో వాణిజ్య సంబంధాలను తెంచుకోవడం ద్వారా స్వయం హాని కలిగించుకుంది. ముఖ్యంగా ఔషధ రంగంలో తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటోంది. పహల్గాం ఉగ్రదాడి భారత్-పాకిస్థాన్ సంబంధాలలో మరో గాయాన్ని మిగిల్చింది. ఈ దాడి వెనుక పాకిస్థాన్ మద్దతున్న ఉగ్రవాద సంస్థలు ఉన్నాయనే ఆరోపణలు భారత్‌లో ఆగ్రహాన్ని రేకెత్తించాయి. ఫలితంగా, రెండు దేశాల పౌరులు తమ స్వదేశాలకు తిరిగి వెళ్లడం, దౌత్య చర్చలు స్థంభించడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి.

**సింధూ నదీ జలాల ఒప్పందం రద్దు**

ఉగ్రదాడికి ప్రతిస్పందనగా, భారత్ 1960 సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఈ ఒప్పందం పాకిస్థాన్ వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకమైనది. ఒప్పందం రద్దు కావడం పాకిస్థాన్‌లో ఆందోళనలను రేకెత్తించింది, ఎందుకంటే సింధూ నదీ జలాలపై ఆ దేశం గణనీయంగా ఆధారపడుతుంది.

**పాకిస్థాన్‌కు ఎదురుదెబ్బ**

పాకిస్థాన్ తన ఔషధ రంగంలో 30-40% ముడి పదార్థాలు మరియు ఔషధ ఉత్పత్తులను భారత్ నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇందులో యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రేడియెంట్స్ (API), యాంటీ-రేబిస్ వ్యాక్సిన్లు, యాంటీ-స్నేక్ వెనం, క్యాన్సర్ చికిత్సకు అవసరమైన మందులు, మోనోక్లోనల్ యాంటీబాడీస్ వంటివి ఉన్నాయి. భారత్‌తో వాణిజ్య సంబంధాలను తెంచుకోవడం వల్ల ఈ దిగుమతులు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది.

**ఔషధ ఎమర్జెన్సీ ప్రకటన**

వాణిజ్య బంధం తెగడంతో, పాకిస్థాన్ ఔషధ ఎమర్జెన్సీని ప్రకటించింది. దేశంలో ఔషధ నిల్వలను పెంచాలని వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆదేశించింది. అత్యవసర ఔషధాలైన రేబిస్ వ్యాక్సిన్, పాము కాటు మందు, మరియు క్యాన్సర్ చికిత్స ఔషధాలను నిల్వ చేయడానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది.

**ప్రత్యామ్నాయ మార్గాల శోధన**

పాకిస్థాన్ ఔషధ నియంత్రణ సంస్థ (DRAP) చైనా, రష్యా, ఐరోపా దేశాల నుంచి ఔషధ దిగుమతులను పరిశీలిస్తోంది. అయితే, ఈ దేశాల నుంచి దిగుమతి చేసుకోవడం ఖర్చుతో కూడుకున్నది. సమయం తీసుకునే ప్రక్రియ. అంతేకాక, భారత్ ఔషధాల నాణ్యత మరియు సరసమైన ధరలను ఈ దేశాలు సమానంగా అందించగలవా అనే అనుమానాలు ఉన్నాయి.

**ఔషధాల అక్రమ దిగుమతి**

భారత్ నుంచి అధికారిక దిగుమతులు నిలిచిపోయినప్పటికీ, ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్, మరియు దుబాయ్ ద్వారా భారతీయ ఔషధాలు అక్రమంగా పాకిస్థాన్‌లోకి చేరుతున్నాయి. ఈ బ్లాక్ మార్కెట్ దందా ఔషధ ధరలను పెంచడంతో పాటు, నకిలీ మందుల విక్రయానికి దారితీసే ప్రమాదం ఉంది. దీనిని అరికట్టడానికి పాకిస్థాన్ అధికారులు చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది.

**బ్లాక్ మార్కెట్ ప్రమాదాలు**

అక్రమ రవాణా ద్వారా వచ్చే ఔషధాల నాణ్యతను నిర్ధారించడం కష్టం, ఇది రోగుల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తుంది. అంతేకాక, బ్లాక్ మార్కెట్ ధరలు సామాన్య ప్రజలకు భారమవుతాయి, ముఖ్యంగా ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాకిస్థాన్‌లో ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది.

**పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభం..**

1960 మరియు 1970 దశకాల్లో పాకిస్థాన్ దక్షిణాసియాలో ఆర్థికంగా బలమైన దేశంగా ఉండేది. విదేశీ సాయం, వ్యవసాయ విప్లవం, మరియు పారిశ్రామిక వద్ధి దీనికి దోహదపడ్డాయి. అయితే, దుష్పరిపాలన, సైనిక నియంతత్వం, మరియు ఉగ్రవాదానికి మద్దతు వంటి తప్పిదాల వల్ల దేశం ఆర్థిక దివాళా అంచుకు చేరింది.

**ప్రస్తుత ఆర్థిక దుస్థితి**

పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు అత్యంత బలహీన స్థితిలో ఉంది. 2023లో ద్రవ్యోల్బణం 38.5%కి చేరడం, విదేశీ మారక నిల్వలు 3.7 బిలియన్ డాలర్లకు పడిపోవడం వంటివి దీనికి సూచికలు. టీ పొడి వంటి ప్రాథమిక వస్తువుల దిగుమతికి కూడా అప్పు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఐఎంఎఫ్ మరియు చైనా నుంచి రుణాలు తాత్కాలిక ఊరట నిచ్చినప్పటికీ, దీర్ఘకాల స్థిరత్వం అనిశ్చితంగా ఉంది.

**ఔషధ సంక్షోభం నివారణ**


ఔషధ ఎమర్జెన్సీని ఎదుర్కోవడానికి పాకిస్థాన్ వేగంగా ప్రత్యామ్నాయ దిగుమతి మార్గాలను ఏర్పాటు చేయాలి. అయితే, చైనా మరియు ఐరోపా దేశాల నుంచి దిగుమతులు ఖర్చుతో కూడుకున్నవి, మరియు స్వదేశీ ఔషధ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి దీర్ఘకాల పెట్టుబడులు అవసరం. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ సంబంధాలు మరింత దిగజారాయి, వాణిజ్య బంధాల తెగడం, సింధూ నదీ జలాల ఒప్పందం రద్దు వంటి చర్యలు పాకిస్థాన్‌ను ఆర్థిక, ఔషధ సంక్షోభంలోకి నెట్టాయి. భారత్ నుంచి ఔషధ దిగుమతులపై ఆధారపడిన పాకిస్థాన్, ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది, కానీ బ్లాక్ మార్కెట్, ఆర్థిక బలహీనతలు సవాళ్లను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ఈ సంక్షోభం నుంచి బయటపడాలంటే, పాకిస్థాన్ తన విధానాలను పునఃపరిశీలించి, శాంతియుత మరియు సమర్థవంతమైన ఆర్థిక సంస్కరణలను అమలు చేయాల్సి ఉంది.

## తెలంగాణ కొత్త సిఎస్ గా రామకృష్ణారావు



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ రామృష్ణారావు నియమితులయ్యారు. ఈ నెలాఖరున అధికారి కుమారి రిటైర్ అవుతుండటంతో రామృష్ణారావుకు ప్రభుత్వం తాజాగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, 1991ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన రామకృష్ణారావు ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఆర్థికశాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈయన వచ్చే ఆగస్టులో రిటైర్డ్ కానున్నారు. ప్రస్తుతం ఉన్న ఐఏఎస్ లలో సీనియర్ ఉన్నారు. ఆర్థికశాఖలో ఈయన చేసిన సేవలు, ఆర్థికంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించడంలో అనుభవం తోడ్పడుతున్నదనే ఉద్దేశంతో సీఎస్ నియమించినట్లు తెలుస్తోంది. రామకృష్ణారావు గతంలో నల్లగొండ జాయింట్ కలెక్టర్ గుంటూరు కలెక్టర్ గా పని చేశారు.ప్రస్తుతం సి ఎస్ గా ఉన్న శాంతికుమారి 1989 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన అధికారి. 2023 జనవరి 11 నుంచి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నారు. రిటైర్మెంట్ అనంతరం శాంతి కుమారిని చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ నియమించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆమె నియామకం ఇప్పటికే ఖరారైందని, అధికారిక ప్రక్రియ మాత్రమే జరగాల్సి ఉందని తెలిసింది.

## రామకోటి రామరాజును ఘనంగా సన్మానం



**చట్టం ప్రతినిధి, సిద్దిపేట (దుబ్బాక):** రామ తాత్వాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్న శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజును రామాలయ ప్రధాన అర్చక పండితులు బీటుకూరి శ్రీనివాచార్యులు ఆదివారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రోజు లక్షల మంది భక్తులచే రామనామాన్ని లిఖించడానికి మూల కారకులు రామకోటి రామరాజు గారేనన్నారు. మా నాన్న స్వర్గీయ బీటుకూరి రాఘవచార్యుల ఆశీస్సులతో రామకోటి రామరాజు సంస్థను అప్పుడు ప్రారంభించి నేటికీ విశ్వవ్యాప్తం చేయడం అయన రామభక్తికీ నిదర్శనం అన్నారు. భద్రాచలం దేవస్థానం నుండి ప్రతి సంవత్సరం ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చి లక్షల మంది భక్తులకు పంపిణి చేయడం అన్నది అందరికీ సాధ్యం అయ్యే పని కాదని భక్తితో రామకోటి రామరాజు సాధ్యం చేస్తున్నాడన్నారు.

## పలువురు ఐఏఎస్‌లకు స్థానచలనం




**చట్టం, సిటీబ్యూరో:** హైదరాబాద్ కేంద్రంగా పలువురి ఐఏఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. జీహెచ్ఎంసీతోపాటు, హెచ్ఎండీఏ, ఫ్యూచర్ సిటీ అథారిటీకి అధికారులను నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. జాబితాలో జీహెచ్ఎంసీ కమిషనర్, హెచ్ఎండీఏ సెక్రటరీ, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్లతోపాటు, హైదరాబాద్ జిల్లాకు అదనపు కలెక్టర్లు కూడా ఉన్నారు. ప్రభుత్వం వెల్లడించిన జాబితాలో హెచ్ఎండీఏ సెక్రటరీగా ఉపేందర్ రెడ్డిని నియమించగా.. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఉన్న ఇలంబర్తిని బదిలీ చేస్తూ ఆయన బాధ్యతలను ఆర్వీ కర్ణన్‌కు అప్పగించింది. ఇలంబర్తిని పట్టణాభివృద్ధి కార్యదర్శిగా నియమించింది. జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌గా హేమంత్ సహదేవ్‌రావు, హైదరాబాద్ అదనపు కలెక్టర్‌గా విద్యాసాగర్‌ను నియమించగా, కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా శశాంక నియమితులయ్యారు. పట్టణాభివృద్ధి ముఖ్య కార్యదర్శిగా ఉన్న దానకిశోర్‌ను కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించగా, ఆయన స్థానాన్ని ఇద్దరు ఐఏఎస్ అధికారులతో భర్తీ చేసింది. అయితే ఇటీవలే హెచ్ఎండీఏ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన గంగాధర్‌ను అంతలోనే బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది.

**ఏడాదిలోపే క్యూ కడుతున్న కమిషనర్లు**


గ్రేటర్‌లో కీలకమైన శాఖ ఏదైనా ఉందని అంటే అది జీహెచ్ఎంసీ మాత్రమే.. అలాంటి శాఖకు కమిషనర్‌గా పట్టుమని రెండేళ్లు సైతం ఎవరూ ఉండడం లేదు. కమిషనర్ రోనాల్డ్‌రోస్ బల్దియాపై పట్టు సాధించి గాడిలో పెట్టే సమయంలోపే కాంగ్రెస్ ప్రభుత్వం ఇంధనశాఖకు బదిలీ చేసింది. తర్వాత వచ్చిన కమిషనర్ ఆమ్రపాలి క్యాట్ (సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ ట్రిబ్యూనల్) ఆదేశాల మేరకు ఏపీ ప్రభుత్వంలో రిపోర్టు చేశారు. నాలుగు నెలల్లోపే ఆమె జీహెచ్ఎంసీనే కాదు రాష్ట్రాన్ని వీడాల్సి వచ్చింది. గతేడాది అక్టోబరు 17న జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తి బాధ్యతలు తీసుకున్నారు. శాఖలవారీగా పట్టు సాధించి ఆర్థిక, శానిటేషన్ విభాగాన్ని గాడిలో పెడుతూ వచ్చారు. 8 నెలలు గడవ ముందే ఇలంబర్తిని పురపాలక శాఖ సెక్రటరీ(హెచ్ఎండీఏ లిమిట్)గా బదిలీగా చేశారు.

## చలో వరంగల్.. బహిరంగ సభ



**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలోగల బి ఆర్ఎస్ పార్టీ పాతికేళ్ల భారత రాష్ట్ర సమితి ప్రస్థానం సందర్భంగా మాజీ మంత్రి ,బాల్కొండ ఎమ్మెల్యే, ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ లోని ఎల్కతుర్తి లో జరుగు రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు బయలుదేరినారు. భీంగల్ మండలంలోని 27 గ్రామాలు,భీంగల్ మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలు, బి ఆర్ఎస్, జెండాను, ఆవిష్కరించి 14 బస్సుల్లో మరియు కార్లలో సుమారు 1000 మంది వరంగల్లో జరుగు భారీ బహిరంగ సభకు బయలుదేరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దొనకంటి నరసయ్య, చౌటుపల్లి రవి, పల్లికొండ నరసయ్య, ఆర్మూర్ మహేష్, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అ తదితరులు ఈ బహిరంగ సభలో పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాష్ట్ర సమితి 25వ ఆవిర్భావ దినోత్సవం



**చట్టం, సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ భవిష్యత్తు బిఆర్ఎస్ భారత రాష్ట్ర సమితి 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట పట్టణ 16,31,32,33,34,35వ వార్డులకి సంబందించి బారాయి మామ్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఎగురవేసిన సిద్దిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బర్ల మల్లికార్జున్, అబ్దుల్ మొయిజ్, రాజు, శ్రీహరి, బిఆర్ఎస్ బీసీ సెల్ కోఆర్డినేటర్ ముదిగొండ శ్రీనివాస్ మరియు వార్డు అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## చీకటి పడితే ఈ రహదారి గుండా నడవలేని దుస్థితి

- చౌదరిగూడెం 1వ వార్డు నుంచి 10వ వార్డుకు రోడ్డు వేయండి
- ఎమ్మెల్యే చొరవ చూపి... రోడ్డును సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలి



**చట్టం షాద్ నగర్ ప్రతినిధి:–** చౌదరిగూడెం గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సి.సి రోడ్డు తమ కలగానే మిగిలిపోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలోని 1వ వార్డులోని శివాజీ చౌరస్తా నుంచి 8వ వార్డులోని పాత రైస్‌మిల్ వరకూ రహదారి తీవ్ర స్థాయిలో గుంతల మాయంగా మారిందని, చినుకు పడితే రాకపోకలకు అంతరాయాలు ఏర్పడుతున్నాయి. కాలినడక కొనసాగించడానికి కూడా తీవ్రమైన ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని,పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు విన్నవించిన ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడంతో 10వ వార్డులోని దళితులు సహా స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.చీకటి పడితే రోడ్డంతా గుంతలతో ఉంటుంది. కాలి బాట కూడా కనిపించదు. పిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటే భయాందోళనకు గురవుతున్న పరిస్థితి ఏర్పడిందని తమ గోడును వెలిబుచ్చారు.ఈ రహదారి ద్వారా మాత్రమే 10వ వార్డు ప్రజలు తమ గ్రామంలోని ప్రధాన కేంద్రాలకు చేరుకునే అవకాశం ఉంటుంది. పైగా, ఇది పూర్వం జిల్లేడు సంస్థానానికి చెందిన కొందుర్గ్ గ్రామానికి వెళ్లే ప్రధాన మార్గంగా వినియోగించబడిందని,ఇప్పుడు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని స్థానికులు అంటున్నారు.ప్రభుత్వం మారింది... శాసనసభ సభ్యులు మారారు... కానీ గ్రామానికి న్యాయం మాత్రం జరలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ చొరవతో తమకు రోడ్డు మంజూరు అయ్యేలా చూడాలని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఈ రోడ్డు సౌకర్యంవంతంగా తీర్చిదిద్దాలని , విద్యార్థులకు వృద్ధులకు ఇబ్బందులు తలెత్తకుండా మేలు కలిగేలా చూడాలని కాలనీవాసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## రజతోత్సవ సభకు కదిలిన బిఆర్ఎస్ నాయకులు..




**చట్టం / పరకాల :** పరకాల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎల్కతుర్తిలో జరుగుతున్న రజతోత్సవ మహాసభకు బయల్దేరిన వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001.,
and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com